# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :శుక్రవారం 30 మే 2025

DIGITAL EDITION


# రాహుల్ నాయకత్వం దేశానికి అవసరం

ప్రజా గొంతుక డెస్క్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వీరతిలకం దిద్ది పంపిస్తే.. ఆయన యుద్ధం మధ్యలోనే యుద్ధం ఆపేశారని సిఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరిస్తే.. మోదీ యుద్ధం ఆపేశారని ఆయన విమర్శించారు. సైనికులకు అండగా నిలిచేందుకే జైహింద్ ర్యాలీ అని తెలిపారు. సొంత ఇళ్లు కూడా లేని నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. మోదీ కాలం చెల్లిన రూపాయి.. రద్దయిన వెయ్యి నోటు అని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వం దేశానికి అవసరమన్నారు. రాహుల్ ప్రధానిగా ఉండి ఉంటే పాక్‌ను రెండు ముక్కలు చేసేవారని.. పీవోకెను లాక్కునేవారని అన్నారు. మనమందరం కలిసి రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ భారత్‌ను యుద్ధంలో గెలిపించలేరని.. రాహుల్ ప్రధాని అయితేనే పాక్, చైనాను ఓడించగలమని పేర్కొన్నారు.



# రైతులకు నష్టం చేస్తే ఊరుకోం

ప్రజా గొంతుక డెస్క్



వ్యాపార ప్రయోజనాల కోసం రైతులకు నష్టం చేస్తే ఊరుకునేది లేదని, నకిలి విత్తనాలు చెలామణి కాకుండా ఉక్కుపాదం తో అణిచివేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.అక్రమార్కులపై క్రిమినల్కేసులను నమోదు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి సప్లై అయ్యే అవకాశంపై ప్రభుత్వం తరుపున అక్కడి ప్రభుత్వంలో మాట్లాడి కట్టడి చేస్తా మన్నారు.నకిలీ విత్తనాలు తీసుకుని వచ్చి అమ్మే పై వారిపై సీరియస్ గా దృష్టి పెట్టి, వారి పై చర్యలు తీ సుకోవాలన్నారు. మంత్రి తుమ్మల మాట్లాడు తూ.. ఎరువులు, విత్తనాలు కొరత లేకుండా చూడాలని.. దానికి కలెక్టర్లే బాధ్యత అని అన్నారు.

# కీలక కమిటీలను ప్రకటించిన ఏఐసీసీ

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ కాంగ్రెస్ నేతలకు ఏఐసీసీ శుభావార్త తెలిపింది. టీపీసీసీలో పలు కమిటీలను ఇవాళ(గురువారం) ఏఐసీసీ నియమించింది.ఓ ప్రకటన విడుదల చేసింది. రాజకీయ వ్యవహారాలు, సలహా, డీ లిమిటేషన్, సంవిధాన్ బచావో కార్యక్రమం, డిసిప్లీనరీ కమిటీలను ప్రకటించింది. తెలంగాణ కాంగ్రెస్‌కు ఐదు కమిటీలను నియమించింది. 22 మందితో రాజకీయ వ్యవహారాల కమిటీని, 15 మందితో సలహా కమిటీని ఏఐసీసీ ఏర్పాటు చేసింది. ఈ రెండు కమిటీలకు ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ సారథ్యం వహించనున్నారు. మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో 'డీ లిమిటేషన్' కమిటీని, పి. వినయ్ కుమార్ చైర్మన్‌గా 16 మందితో సంవిధాన్ బచావ్ కార్యక్రమ కమిటీ, ఎంపీ మల్లు రవి నేతృత్వంలో ఆరుగురితో డిసిప్లీనరీ కమిటీలను ఏఐసీసీ నియమించింది.

# భవిష్యత్తులో వైఎస్సార్ పార్టీకి అడ్రస్ ఉండదు..



ప్రజా గొంతుక డెస్క్ భవిష్యత్తులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అడ్రస్ ఉండదని సీఎం చంద్రబాబు ఎద్దేవా చేశారు. కడప టీడీపీ మహానాడు బహిరంగ సభలో ప్రసంగించిన ఆయన గత పాలనపై తీవ్ర విమర్శలు చేశారు.రాష్ట్రాన్ని అప్పులమయం చేశారు. గత ఐదేళ్లలో భూమాఫియాలు చెలరేగిపోయాయి. నమ్మి ఓట్లేస్తే ప్రజలను మోసం చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ల్యాండ్, ఇసుక, మైన్‌ను దోచుకున్నారు.జే బ్రాండ్ పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారు. యువతను డ్రగ్స్, గంజాయిలకు అలవాటు పడేలా చేశారు. ఆర్థిక ఉగ్రవాదులతో రాష్ట్రానికి చాలా నష్టం. వచ్చే మహానాడు నాటికి భూ సమస్యలు లేకుండా చేస్తాం.నాకున్న అనుభవంతో సవాళ్లను అధిగమిస్తు." అని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# భక్తులేవరూ నమ్మవద్దు

ప్రజా గొంతుక డెస్క్ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ



రాజరాజేశ్వరస్వామివారి ఆలయాన్ని జూన్ 15 నుంచి మూసివేస్తున్నరంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవమని, వాటిని భక్తులేవరు నమ్మవద్దని ఆలయ ఈ.వో వినోద్ స్పష్టం చేశారు.సామాజిక మాధ్యమాల్లో రాజన్న ఆలయం మూసివేస్తున్నారంటూ విస్తృతంగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో గురువారం ఈ.వో ఈ విషయంపై స్పందిస్తూ క్లారిటీ ఇచ్చారు. వేములవాడ రాజన్న ఆలయం మూసివేత అంశంలో కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు జరుగుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, కానీ భక్తులేవరూ ఈ వార్తలను నమ్మవద్దని కోరారు.

# మావోయిస్టు కీలక నేత హిడ్మా అరెస్టు

ప్రజా గొంతుక డెస్క్ మావోయిస్టు కీలక నేత కుంజం హిడ్మా పోలీసులకు చిక్కాడు. మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్న హిడ్మాను ఒడిశా పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. కోరాపుట్ జిల్లాలోని బోయిపారిగూడ ప్రాంతంలోని అడవిలో సోదాలు నిర్వహిస్తున్న సమయంలో హిడ్మాను అరెస్టు చేసినట్లు ఒడిశా పోలీసులు ఈరోజు వెల్లగించారు.అడవిలోని ఒక కొండ వద్ద మావోయిస్టు శిబిరాన్ని కనుగొంది. శిబిరాన్ని చుట్టుముట్టడానికి బృందం ముందుకు సాగుతుండగా... మావోయిస్టులు పోలీసు సిబ్బందిపై కాల్పులు జరిపి అటవీ ప్రాంతంలోకి పారిపోయారు. తర్వాత జరిగిన సోదాల్లో మావోయిస్టు నేత కుంజం హిడ్మా సమీపంలోని పొదల్లో దాక్కునేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అయితే ఆ మిగిలిన మావోయిస్టులు తప్పించుకుని పారిపోయారు.



# రాసిపెట్టుకోండి, కలిసే ఉంటాం

ప్రజా గొంతుక డెస్క్ రెడ్ కలర్ చూసినా వాళ్లకు నిద్ర పట్టడం లేదని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మహానాడులో జరిగిన బహిరంగ సభలో లోకేష్ కీలక ప్రసంగం చేసారు.వైసిపి విధ్వంస పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది, దేశానికే అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ ను అప్పులప్రదేశ్ గా మార్చేశార ని చెప్పుకొచ్చారు. టీడీపీ లో కార్యకర్తే అధినేత అని లోకేష్ స్పష్టం చేసారు. ఆరు శాసనాలే శ్వాసగా పని చేస్తామని.. కార్యకర్తలు ఎప్పుడైనా తనను కలవచ్చని వెల్లడించారు. పవన్ తనకు అన్న లాంటి వారని.. కూటమి లో విడాకులు ఉండవని తేల్చి చెప్పారు.



# బండారి గంగాధర్ కు శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ ప్రతిష్టాపన ఆహ్వాన పత్రిక.

అందజేసిన పిల్లుట్ల గౌడ సంఘం నాయకులు. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మే 29:



మెదక్ జిల్లా.శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామంలో నూతనంగా నిర్మించినటువంటి శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా గౌడ సంఘం ఆధ్వర్యంలో గురువారం రోజున బీసీ నాయకులు జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ కు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. అలాగే అమ్మవారి 4,5,6,7 తేదీల్లో జరగబోయే ఉత్సవాలు ధ్వజస్తంభ ప్రతిష్టాపన, గణపతి పూజ. అగ్ని ప్రతిష్టాపన,జలాధివాసం, కల్యాణ హెూమాలు, మండప పూజలు, శాంతి హెూమాలు,మహాబలి నివేదన,కుంభాభిషేకం,మరియు ఎల్లమ్మ కళ్యాణ మహెూత్సవానికి కుటుంబ సమేతంగా వచ్చి ముఖ్య అతిథులుగా హాజరై మీయొక్క సహాయ సహకారాలు అందించాలని అమ్మవారి దర్శన భాగ్యం చేసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద గౌడ్ బుర్ర పోచ గౌడ్, బుర్ర తిరుపతి గౌడ్, బుర్ర పోచ గౌడ్, బొందిలా శ్రీనివాస్ గౌడ్, కర్రే ఆంజనేయులు గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్,బుర్ర మహేష్ గౌడ్, బుర్ర అనిల్ గౌడ్, బాసంపల్లి శ్రీధర్ గౌడ్, బిజీఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాసిపేట గురుకుల పాఠశాలకి సీఎం రేవంత్ రెడ్డి అయిదు లక్షల విరాళం

ప్రజా గొంతుక న్యూస్ ( ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)



మంచిర్యాల జిల్లా తెలంగాణ సాంఘిక సంక్షేమ కాసిపేట బాలుర పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఉటూరి సంతోష్ కుమార్ బుధవారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఐదు లక్షల చెక్కును, ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల వెలువడిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ కు 5 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం హైదరాబాద్ బంజారా హిల్స్ లో గల బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఉన్న 239 సాంఘిక సంక్షేమ గురుకులాలలో వంద శాతం సాధించిన 14 గురుకులాల్లో కాసిపేట గురుకులం ఉండడం హర్షనీయమన్నారు. పదవ తరగతి ఫలితాలలో స్కూల్ టాపర్ గా సిహెచ్ చైతన్య 549, అలాగే 500 పైగా మార్కులు 22 మంది విద్యార్థులు సాధించార న్నారు విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచడానికి ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం, కామన్ డైట్ మెనూ అమలు చేయడం వలన విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండి చదువు పట్ల దృష్టి సారించడం జరుగుతుందన్నారు.మెరుగైన ఫలితాలు సాధించడానికి కృషిచేసిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ స్ఫూర్తితో భవిష్యత్తులో ఇంతకన్నా మంచి ఫలితాలు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. నూరు శాతం ఫలితాలను సాధించిన ప్రిన్సిపాల్ లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ , సాంఘిక సంక్షేమ గురుకుల కార్యదర్శి అలుగు వర్షిని, కాళేశ్వరం జోన్ -1అధికారిని అరుణ కుమారి ప్రత్యేకంగా అభినందించారు.

# టీజేఎఫ్ రజితోత్సవ గోడ పత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ..

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



నగరంలోని నెక్లెస్ రోడ్డు లో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ నిర్వహించనున్న టీజేఎఫ్ 25 వసంతాల సంబురాల గోడ పత్రికను గురువారం బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు లు వేర్వేరుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఏర్పడి ప్రజలను చైతన్య పరిచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించిన టీజేఎఫ్ 25 వసంతాల రజతోత్సవ సంబురాలను నిర్వహించుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (హెచ్ - 143) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుధీర్ మంకాల, పలువురు విలేకరులు , కార్పొరేటర్ లు జగన్,విజయ్ శేఖర్ గౌడ్ ,మంత్రి సత్య నారాయణ,సురేష్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడ మండలం కొట్టాల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పైలట్ గ్రామాలలో నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మిక తనికి.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ).



నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలం

కలెక్టర్ ఇలాత్రిపాఠి, కొట్టాల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు.మండలంలోని పైలెట్ గ్రామమైన కొట్టాలలో 54 ఇండ్లు మంజూరు చేయడం జరిగింది అని ఇందుకు గాను 11 ఇండ్లకు బేస్ మెంట్ పూర్తి చేశారు.అయినటువంటి ఇండ్లకు బిల్లు మంజూరు కావడం జరిగింది. పురోగతిని పరిశీలించి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు లబ్ధిదారులు గృహప్రవేశం చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీవో రమణారెడ్డి, మరియు మర్రిగూడ ఎంపీడీవో జి.మునయ్య, ఎమ్మార్వోజక్కర్తి శ్రీనివాసులు,ఎంపీవో రవికుమార్, మర్రిగూడ ఆర్ ఐ లు కొట్టాల గ్రామ సెక్రటరీ, మాజీ జడ్పీటీసీ మేతరీ యాదయ్య,మరియు లెంకలపల్లి ఎంపీటీసీ ఎర్పుల శ్రీశైలం, నందికొండ లింగారెడ్డి,గ్రామప్రజలు, తదితరులుపాల్గొన్నారు.

# పేదింటి ఆడపిల్ల వివాహానికి పూస్తే,మట్టెలు అందజేత..

108 మంది కి పుస్తే,మట్టెలు అందజేసిన అయిత బాలకిషన్ లలిత దంపతులు..

కామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.



కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన అయిత బాలచంద్రం లలిత దంపతులు మద్దికుంట గ్రామానికి చెందిన తోట బిక్షపతి చిన్న లక్ష్మి ల కుమార్తె అంజలి వివాహానికి పుస్తె మట్టే లను శ్రీ పరంజ్యోతి అమ్మ భగవాన్ ఆలయంలో అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నేటి సమాజంలో కోట్ల రూపాయల డబ్బు ఉన్న పేదవారికి సహాయం చేయాలనే ఆలోచన కొద్దిమందిలో మాత్రమే ఉంటుందని అలాంటి వారిలో అయిత బాలచంద్రం లలిత దంపతులు ఒకరని అన్నారు,108 మంది ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తే,మట్టలు ఇవ్వడానికి ముందుకు రావడం వారికి ఉన్న సామాజిక సేవ కునిదర్శనమని వారికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పటివరకు 30 మందికి పుస్తె మట్టలను అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రం చంద్రశేఖర్, గోవింద్ భాస్కర్,శ్రావణి, స్వరూప లు పాల్గొనడం జరిగింది.

# పులిగిల్లలో రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం

వలిగొండ మే 29 ప్రజా గొంతుక ప్రతినిధి




యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో రెడ్డి సంఘం కార్యవర్గ సమావేశం అధ్యక్షులు పైల్ల మల్లారెడ్డి ఆధ్వర్యంలో గురువారం రోజున జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ సంఘం చిట్టి 300 మంది సభ్యత్వాలను సేకరించామని అందులో భాగంగా 6,60,000 రూపాయలను వ్యవసాయ పెట్టుబడులకు సభ్యులందరూ ఉపయోగించుకుంటున్నామని, అంతేకాకుండా దాతల సహకారంతో రెడ్డి సంక్షేమ భవనం ఏర్పాటు కోసం సభ్యులంతా సహకరించాలని వారు కోరారు. అనంతరం రెడ్డి సంఘం గ్రామ కార్యదర్శి వాకిటి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి కుటుంబంలో ఏర్పడుతున్న చిన్న చిన్న భూతగాదాలను కమిటీలోని పరిష్కరించుకునేందుకు సభ్యులంతా సహకరిస్తున్నారని, అదేవిధంగా కొత్త సభ్యులు చేరేందుకు జూన్ 5వ తేదీ వరకు 2000 రూపాయల సభ్యత్వరుసుముగా అదే విధంగా ఆరవ తేదీ నుంచి 2500 రుసుముగా చెల్లించాలని నిర్ణయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం కార్యవర్గ సభ్యులు కోలన్ మహేందర్ రెడ్డి, కొలను రాంరెడ్డి, గుమ్మడి జంగారెడ్డి, మన్నెం వెంకట్ రెడ్డి కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, నక్కల సందీప్ రెడ్డి, జక్క నార్సింహ రెడ్డి, బొబ్బల నార్సింహరెడ్డి, పైల్ల అంజిరెడ్డి, వరకంతం పుల్లారెడ్డి, నక్కల అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అలుగు వర్షిణిపై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎంఎస్ఎఫ్ డిమాండ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :




– ఎస్సీ గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణి దళిత విద్యార్థులపై వివక్ష చూపుతున్నారని ఆరోపిస్తూ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ తీవ్రంగా మండిపడింది. గురువారం అచ్చంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎంఎస్ఎఫ్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జి బుక్కపురం మహేష్ మీడియాతో మాట్లాడుతూ, అలుగు వర్షిణిపై వెంటనే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలుగు వర్షిణి తీసుకున్న కొన్ని నిర్ణయాలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టాయని మహేష్ విమర్శించారు. ముఖ్యంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు గతంలో లభించే హాస్టల్ వసతిని ఈ ఏడాది తొలగించడం వల్ల వేలాది మంది విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అలాగే విద్యార్థులు అనారోగ్యానికి గురైనపుడు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మాత్రమే చికిత్స తీసుకోవాలని, ఎంత దూరమైనా నడిచేలా నిబంధనలు విధించారని ఆరోపించారు. గౌలుదొడ్డి వంటి సిఓవి కాలేజీల్లో చదువుతున్న దళిత విద్యార్థులు నీట్ ర్యాంకులు సాధించడాన్ని జీర్ణించుకోలేక, అక్కడి ప్రైవేట్ ఫ్యాకల్టీని తొలగించినట్లు ఆరోపించారు. నాణ్యమైన విద్యను అందిస్తున్న సిఓవి,ఎస్ఓఇ కాలేజీల సంఖ్యను తగ్గించడం వల్ల విద్యార్థుల భవిష్యత్ పై ప్రభావం పడుతోందని తెలిపారు. "అలుగు వర్షిణి తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలు విద్యార్థులపై ప్రభావం చూపుతున్నాయి. దళిత విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని ఆమె వ్యవహరిస్తుండడం అన్యాయమనీ, ఆమెను వెంటనే పదవి నుండి తొలగించి, అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలి," అని మహేష్ డిమాండ్ చేశారు. దీనిపై ప్రభుత్వం స్పందించకపోతే, రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మీసాల గణేష్, భారత్, సంపూర్ణ, జ్యోతి తదితర మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శోకసంద్రంలో చిన్న కోర్పోల్ కానరాని లోకానికి మంగి రవి

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి




వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చిన్న కుర్పోల్ గ్రామంలో రాలిన ఆణిముత్యం ,మంగి రవి గత ఏడు నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ హాస్పటల్లో బోన్ న్యూరో వ్యాధితో చికిత్స పొందుతూ ఉదయం నాలుగు గంటల సమయంలో తుది విశ్వాస విడిచాడు ములుగులో స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు భార్య ,నిహారిక, 2 రెండు సంవత్సరాల కుమారుడు అగస్త్య, రెండవ కుమారుడు 14 రోజుల పసికందు చిన్న వయసులో భర్తను కోల్పోయి కన్నీరు మున్నీరుగా ఆరోదిస్తున్న భార్య నిహారిక, తల్లి రామక్క, పెద్ద కుమారుడు సంపత్, రెండవ కుమారుడు రవి, మూడవ కుమారుడు రాజు, ముగ్గురు కొడుకుల తర్వాత భర్తను కోల్పోయి ఎన్నో ఇబ్బందులు పడుతూ కూలి నాలి చేసి కొడుకులను చదివించిన తల్లి , తమ తల్లి కష్టాన్ని చూసి పట్టుదలతో చదివి ఇద్దరు అన్నదమ్ములు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు తల్లిని కంటికి రెప్పలా చూసుకుందాం అనుకున్నా ,రవి ఆశలు ఆ దేవుడు కానరాని లోకానికి తీసుకెళ్లి కుటుంబాన్ని శోక సంద్రంలో ముంచి కష్టాల కడలిలో వదిలేశాడు తమ ఆత్మబంధువు రవికి చివరి వీడ్కోలు పలికిన స్నేహితులు బంధువులు గ్రామ ప్రజలు



# ఆర్థిక సహాయం అందజేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 29:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామానికి చెందిన దాసరి వీరేష్ పూరి గుడిసె ఇటీవల కురుస్తున్న అకాల వర్షానికి కూలిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి,ప్రముఖ సంఘ సేవలు పబ్బ మహేష్ గుప్తా అందజేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు చింత స్వామి, పిల్లి శివకుమార్, పిల్లి కృష్ణ, ముంద్రాతి స్వామి, గుర్రాల గణేష్,దప్పు నర్సింలు , సంద్ర సుదర్శన్,దాసరి పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడ నూతన ఎమ్మార్వో శ్రీనివాస్ కు సన్మానం.

నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలం



నూతన తాసిల్దారిగా,పదవి బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో జక్కర్తిశ్రీనివాస్ కు మర్యాదపూర్వకంగా మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్,ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా శాల్వాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మర్రిగూడమండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోమల వెంకన్న ,తెలుగుదేశం పార్టీ కార్యదర్శిపుప్పాల యాదయ్య, మర్రిగూడ మండల టిడిపిఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య లెంకలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు వరికుప్పలశ్రీనివాస్ పాల్గొన్నారు.

# మాలల భవిష్యత్తు కొరకు మాలల జేఏసీ ఆధ్వర్యంలో సమలిఆలోచనలు.... మాస శేఖర్

హైదరాబాద్ ప్రజా గొంతుక ప్రతినిధి29 మే 2025



న్యూస్ టుడే హైదరాబాద్ఈరోజు ఓయూ గెస్ట్ హౌస్ లో మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మాలల భవిష్యత్తు కార్యాచరణ పై చర్చ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాలల తదుపరి కార్యక్రమాలు ఏంటి ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలి దాన్ని ఏ విధంగా సన్నద్ధం చేయాలి జిల్లాల వారిగా రాష్ట్రవ్యాప్తంగా ఏ విధంగా దాన్ని ముందుకు తీసుకెళ్లాలని అంశాలపై వివిధ రంగాలకు చెందినటువంటి రిటైర్డ్ అధికారులు ,యువ నాయకులు ,విద్యార్థి నాయకులు, జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల పరిరక్షణ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మాసశేఖర్ ,మందల భాస్కర్, బాలకృష్ణ ,మామిడాల శ్రీనివాస్ ,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# గద్వాల మెడికల్ కళాశాల, అసిస్టెంట్ డైరెక్టర్. రమేష్ నీ మర్యాదపూర్వకలుచుకున్న


దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు. కాశపోగు జాన్,
పి వై ఎల్, జిల్లా అధ్యక్షులు. బీరెల్లి దానయ్య,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 29( ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల నందు అసిస్టెంట్ డైరెక్టర్ పదోన్నతి పొందిన రమేష్ ని మెడికల్ కళాశాల నందు శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేసి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో. మన్నపురం రాముడు, అనిల్ కుమార్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# హృదయ పూర్వక పెళ్లిరోజు శుభాకాంక్షలు

ఎర్రమట్టి వీధి బోయ పాలెం నరసింహులు అన్న %డ%వదినమ్మ దంపతులకు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధులు 29 ( ప్రజా గొంతుక):



ఇలాంటి పెళ్లి రోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయు రారోగ్యాలతో ఉండాలని అలాగే మీ అన్యోన్య దాంప త్యం ఇలాగే వందేళ్ళు గడపాలని మన స్ఫూర్తిగా ఆ భగవం తునికోరుకుంటు న్నానుఆగని ప్రయాణమై, యుగాలుగా సాగిన మీరిద్దరూ..ఓ కాలమా..ఆగుమ, తనే నా చెంతనుండగా తరమకే ఓ దూరమా..అంటూ సాగిపోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్ట్ రామాంజనేయులు.

# డా.శిల్ప ఆధ్వర్యంలో యోగ పై శిక్షణ

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 29 (ప్రజా గొంతుక ):



సీనియర్ సిటీ జన్ లకు గురువారం గద్వాల జిల్లా కేంద్రం లో డా.. శిల్పా ఆధ్వర్యంలో యోగ పై విశ్రాంతి ఉద్యోగుల భవనం లో శిక్షణ ఇచ్చారు. యోగ వల్ల కలిగే ప్రయోజనం గురించి వారు తెలియజేసారు. ఇంటర్ నేషనల్ యోగ దినోత్సవం ను పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేశారు. సీనియర్ సిటీజన్ ఫోరమ్ అధ్యక్షులు మోహన్ రావు మాట్లాడుతూ యోగ ప్రాధాన్యత ను మరింత విస్తృత పరిచేందుకు స్మృతి వనం లో కూడా ఏర్పాటు చేయాలనీ కలెక్టర్ ను కోరారు. కార్యక్రమం లో విశ్రాంతి ఉద్యోగ సంఘ అధ్యక్షు లు లక్ష్మిరెడ్డి, సభ్యులు లు హనుమంతు. చక్రధర్, తదితరులు ఉన్నారు.

# కలెక్టర్ ని కలిసిన నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ

ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)



మంచిర్యాల కలెక్టరేట్ తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గీట్ల సుమిత్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ దీపక్ కుమార్ ని కలిశారు. వివిధ కారణాలతో నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం కార్యవర్గము సభ్యులు కొన్ని స్థానాల వారు రాజీనామ చేయాగ ఇటీవల ఆయా స్థానాలను రాష్ట్ర కమిటీ వారు జిల్లా కార్యదర్శిగా కవిత రాణి, ని కోశాధికారి గా సుజాత ను ఎన్నుకొని ఉత్తర్వులు జారీ చేయగా జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పూర్తి స్థాయి కమిటీ సభ్యులతో కలెక్టర్ కుమార్ దీపక్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. కార్యక్రమములో మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యులు జిల్లాలో వివిధ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఆఫీసు సబర్డినేట్స్ పాల్గొన్నారు

# భారత్ మాలా రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలి..

-నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు.
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 29 ( ప్రజా గొంతుక ):



గురువారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జాతీయ రహదారి నిర్మాణానికి భూములు కోల్పోయిన కే.టీ మండలం కుచినేర్ల, అయిజ మండలం దేవబండ గ్రామాల రైతులతో జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రైతుల నుంచి ప్రత్యక్షంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో కేటీ దొడ్డి నుండి రాజోలి వరకు సుమారు 55 కిలోమీటర్ల పొడవున భారత్ మాల రహదారి నిర్మించబడుతున్నదని తెలిపారు. భారత్ మాలా రహదారి పూర్తయిన తర్వాత రవాణా, వ్యవసాయం, వ్యాపారం వంటి అనేక రంగాల్లో జిల్లా వేగవంతమైన అభివృద్ధి సాధించగలదని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాజెక్టులో ఇప్పటికే 70 నుండి 80 శాతం వరకు పనులు పూర్తయ్యాయని,ఇది రైతుల సహకారం తోనే సాధ్యమైందని పేర్కొన్నారు.రైతుల సహకారంతో మిగిలిన పనులను త్వరగా పూర్తిచేసి, రహదారిని ప్రజల వినియోగా నికి అందుబాటులోకి తీసుకోవరావడం జరుగుతుందని తెలిపారు. రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి ప్రతిఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తా మని అన్నారు. నష్టపరిహారం పెంచే దిశగా ఎన్హెచ్ఏఐ అధికారులతో చర్చలు జరుపుతున్నామని, తగిన నిధులు మంజూరు అయ్యేలా ప్రభుత్వం చర్యలుతీసుకుంటుందని తెలిపారు.రైతుల సహకారం వల్లే ఈ ప్రాజెక్టు ఈ స్థాయికి చేరుకుందని కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్లో కూడా అదే విధంగా సహకారం అందిస్తే, మిగిలిన పనులు త్వరగా పూర్తయ్యే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ,నర్సింగ రావు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# పిజెపి కెనాల్ ఇన్ఫ్లో పెరిగినందున లోతట్టు ప్రాంతాలు నదీగర్భ ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని

-జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ కుమార్ఒక ప్రకటనలో తెలిపారు.
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 29 (ప్రజా గొంతుక ):



ఎగువ ప్రాంతాలలో అధికంగా కురుస్తున్న వర్షాల కారణంగా ధరూరు మండలంలోని పరీవాహక ప్రాంతాలలో ఎగువ ఆనకట్టల నుండి నేటి విడుదల పెరిగినందున, పీజెపి ఆనకట్టలోకి ఇన్ఫ్లో గణనీయంగా పెరిగే అవకాశం ఉన్నదని, ఈ సాయంత్రం నాటికి స్పిల్వే గేట్లు తెరవబడతాయని, ప్రస్తుతం ఉన్న 40,000 క్యూసెక్కుల నుండి రేపటి వరకు దాదాపు 1,00,000 క్యూసెక్కుల నేటి ప్రవాహం పెరగవచ్చుని, ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, భద్రత కోసం తగినా జాగ్రత్త చర్యలను చేపట్టాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నదిలో నీటి మట్టాలు పెరిగే అవకాశం గురించి నివాసితులను, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు మరియు నదీగర్భ ప్రాంతాలలోని వారిని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు. తదుపరి నోటీసు వచ్చే వరకు నదీగర్భంలోకి లేదా ఆనకట్ట దిగువన ఉన్న ఏవైనా వరదలకు గురయ్యే మండలాల్లోకి ప్రవేశించవ ద్దని లేదా వాటిలోకి వెళ్లవద్దని ప్రజలకు తెలుపారు.

# చలో వరంగల్ విజయవంతం చేద్దాం

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కీ ఘన స్వాగతం పలకడానికి సిద్ధం కండి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మహేశ్వరం మండల్ ఇన్చార్జి బక్కని. రవి మాదిగ ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ ఈ నెల 31 న ఛలో వరంగల్ రైల్వే స్టేషన్...
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వర్ మండల కేంద్రం లోని ఎమ్మార్పీఎస్ నాయకులు...పద్మశ్రీ అవార్డు తీసుకొని డిల్లీ నుండి వరంగల్ కు విచ్చేయుచున్న మంద కృష్ణ మాదిగ కి ఘన స్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున కదలిరండి ...ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల ఇంచార్జ్ బక్కని రవి మాదిగ మాదిగ మహేశ్వరం మండలం అధ్యక్షుడు ఎమ్మార్పీఎస్ఎర్ర గణేష్ మాదిగ మహేశ్వరం మండల కేంద్రం లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31న వరంగల్ నగరానికి ఢిల్లీ నుండి విచ్చేయుచున్న పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ కి ఘన స్వాగతం పలకడానికిమహేశ్వరం మండలం నుండి ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల శ్రేణులు జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు తరలిరావాలని మరియుజిఅదే రోజు హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సు జరుగుతుందని తెలిపారు. మరియు అనుబంధ సంఘాల నాయకులు కవులు కళాకారులు విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగిందని అన్నారు.కులం పేరు చెప్పుకోవడానికి భయపడే స్థాయి నుండి మాదిగ పేరు పక్కన పద్మ శ్రీ తీసుకొచ్చిన మహనీయుడు పల్లెలో పలకరింపుకి రాష్ట్రపతి భవన్ లో బలంగా పలకరించిన గనుడు పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ కి ఘనస్వాగతం పలుకుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ... ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గణేష్ మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి నర్కూడ అర్జున్ మాదిగ, బక్కని అశోక్ మాదిగ,ఎర్ర శేఖర్ మాదిగ, తిరుమలి కృష్ణ మాదిగ,ఎర్ర నవీన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు....

# అభివృద్ధి పనుల పూర్తికోసం అధికారులతో సమావేశం

-ఎమ్మెల్యే కేపీ వివేకానంద ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జంట సర్కిళ్లయిన కుత్బుల్లాపూర్, గాజుల రామారం ఉప కమిషనర్లు, వివిధ విభాగాల అధికారులతో వివిధ డివిజన్లు, కాలనీలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..... రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎలాంటి విపత్తులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిబ్బందిని సమాయత్తం చేస్తూ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సిద్ధంగా ఉండాలని, అలాగే వివిధ కాలనీలలో, బస్తీలలో కొనసాగుతున్న రోడ్డు, భూగర్భ డ్రైనేజీ వంటి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జంట సర్కిళ్ల లోని బస్తీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టడంతో పాటు నూతన పనులకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. వివిధ డివిజన్లలో అసంపూర్తిగా ఉన్న నాలా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కాలనీలలో పిల్లలు, పెద్దలకు ఆహ్లాద భరితంగా ఉన్న పార్కులను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు ఓపెన్ జిమ్ ల నిర్వహణ, ప్రహరీ గోడ నిర్మాణం వంటి చర్యలు చేపట్టాలన్నారు. జంట సర్కిళ్ల పరిధిలోని శ్రీనివాస్ నగర్, కళావతి నగర్, దేవేందర్ నగర్, భగత్ సింగ్ నగర్, పద్మా నగర్ ఫేస్ 1 కాలనీలలోని స్మశాన వాటికలను ఆధునీకరించి మోడర్న్ గ్రేవ్ యార్డ్ నిర్మించాలని సూచనలు చేశారు. మోడల్ మార్కెట్లను ప్రజా అవసరాలకు ఉపయోగపడేలా 100% వినియోగించాలి. అవసరమైన చోట కమ్యూనిటీ హాల్ నిర్మాణాలను చేపట్టి ప్రజలకు అవసరమయ్యేలా చూడాలి. జగద్గిరిగుట్ట అవుట్ పోస్ట్ వద్ద ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు సిగ్నల్ లను ఏర్పాటు చేయాలి.జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ లో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులలోని సిబ్బంది కోసం విశ్రాంతి గదులు, టాయిలెట్ల నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలి. పరికిచెరువులో మురుగునీరు కలవకుండా శుద్ధికరణ చర్యలు చేపట్టి చెరువును సుందరీకరించాలి. 128 చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్లో అసంపూర్తిగా మిగిలిపోయి ఉన్న పనులను చేపట్టి ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవాలి.129 సూరారం డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీలోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. 130 సుభాష్ నగర్ డివిజన్ రాజీవ్ గృహకల్ప నుంచి ఎస్.ఆర్. నాయక్ నగర్ వరకు నాలా పనులను అటవీశాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిర్మించాలి. విద్యాసంస్థలు, ఆస్పత్రులు అధికంగా ఉన్న చింతల్ మెయిన్ రోడ్ లో పాదచారులు రోడ్డు దాటేందుకు అనుగుణంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలి. పాపయ్య యాదవ్ నగర్ నుంచి బాలానగర్ బిబిఆర్ ఆసుపత్రి వైపుగా వెళ్ళే నాలా విస్తరణ పనులను చేపట్టే విధముగా కూకట్ పల్లి సర్కిల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు చేపట్టాలి. తద్వారా కుత్బుల్లాపూర్ లో వరద ప్రవాహం సాఫీగా సాగుతుందని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధిని కల్పించేందుకు ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అర్హులైన లబ్ధిదారులందరికీ అందేలా చూడాలని, ఈ పథకాన్ని నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకొనేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలనే సంకల్పంతో ఏర్పాటుచేసిన డివిజన్ వార్డు ఆఫీసులలో నిర్ణీత సమయాన్ని నిర్దేశించి అధికారులు, సిబ్బంది ఉండి ప్రజలకు సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్లు నరసింహ, మల్లారెడ్డి, కార్పొరేటర్లు జగన్, విజయ శేఖర్ గౌడ్, రషీదా మహమ్మద్ రఫీ, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, కెఎం.గౌరీష్, ఇంజనీరింగ్ విభాగం ఈఈలు లక్ష్మీ గణేష్, కిష్టప్ప, డీఈ లు పాపమ్మ, శిరీష, రూపాదేవి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం తడిసి రైతులకు నష్టం వాటిల్లకుండా ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరవేసేందుకు

-తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా సరఫరాల జిల్లా మేనేజర్ విమల తెలిపారు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఎన్ని 29 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం లత్తిపురం గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో రుతుప వనాలు ముందుగానే వచ్చినందున వర్షాలు కురియడం జరుగుతుం దని, దీనివల్ల ధాన్యాన్ని ఆరబెట్ట డం ఇబ్బంది అవుతుంద న్నారు.అయినప్పటికీని రైతులకు నష్టం వాటిల్లకుండా వరి ధాన్యాన్ని సేకరించి రైస్ మిల్లర్లకు చేర వేయ డం జరుగుతుందని తెలియజే శారు. వరి ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరవేసేందుకు అదనంగా వాహనాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇప్పటికే తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్లకు చేరవేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే ట్యాబ్ ల ద్వారా ఆన్ లైన్ లో వివరాలను నమోదు చేసి సంబంధిత రైతులకు 48 గంటలలో వారి డబ్బులు వారి ఖాతాకు నేరుగా జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉన్న గోనె సంచులు, తార్పాలిన్లను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా ఇళ్ళు నిర్మించుకోవాలి. మంత్రి. జూపల్లి.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరూ త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణా రావు అన్నారు. శుక్రవారం బాన్సువాడ లో బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాల మహిళా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల అవగాహన సదస్సు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద వాళ్లకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్వంత ఇంటి స్థలం ఉంటే 5 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్ల నిర్మాణాలను త్వరగా నిర్మించుకోవాలని తెలిపారు. రాష్ట్రం లోని మహిళల సంక్షేమం కోసం ఆర్టీసీ లో ఉచిత రవాణా సౌకర్యం కల్పించిందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూ. లకే వంట గ్యాస్ సిలెండర్, సన్న బియ్యం, రుణ మాఫీ పథకాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నదని తెలిపారు. 8 లక్షల కోట్ల అప్పు ఉన్నప్పటికీ ప్రతీ నెల 6500 కోట్ల వడ్డీ చెల్లిస్తూ ప్రభుత్వం పేద వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి అద్దె చెల్లిస్తున్నారని, పెట్రోల్ బంక్ లను, సోలార్ పవర్ యూనిట్లను మంజూరు చేయడం జరుగుతున్నదని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకానికి 8 వేల కోట్లతో పథకాన్ని ప్రారంభించడం జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రంలో పిల్లలు పక్కదారి పట్టకుండా భద్రంగా చూసుకోవాలని, గంజాయి వంటి మత్తు పదార్థాల వైపు వెళ్లకుండా చూడాలని మహిళలకు తెలిపారు.బాన్సువాడ శాసన సభ్యులు , ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై అవగాహన కల్పించామని, ప్రతీ నియోజక వర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయడం జరుగుతున్నదని తెలిపారు. మంజూరు అయిన లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. బీర్కూర్ మండలంలో 370, నసురుల్లాబాద్ మండలంలో 374 మందికి ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు వెంటనే నిర్మించుకొని దశల వారీగా 5 లక్షలు పొందాలని తెలిపారు. నిరుపేద మహిళలకు ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇండ్ల నిర్మాణానికి కావలసిన స్టీల్, సిమెంట్ ముడిసరుకు మండల ధరల నియంత్రణ కమిటీలను వేయడం జరిగిందని, ఇసుక ఉచితంగా పొందవచ్చని కాని రవాణా, లేబర్ ఖర్చులు లబ్ధిదారుడు చెల్లించాలని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మంజూరు పత్రాలను మంత్రి అందజేశారు. ఈ సమావేశంలో ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ మే 29 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



చుంచుపల్లి మండలం జూలూరుపాడు ట్రీట్మెంట్ యూనిట్ పరిధిలోని పెనగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) నందు 2025 మే 29 శుక్రవారం క్షయ (టిబి) వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. టిబి సూపర్వైజర్ రఫాయల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, హైదరాబాద్లోని గ్రాన్యూల్స్ ఇండియా ఫార్మాస్యూటికల్ కంపెనీ సౌజన్యంతో అందించబడిన న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నేహా ఆమ్రిన్ మరియు హెల్త్ విజిటర్ (హెచ్.వి) చిట్టెమ్మ కారం వెంకటేశ్వర్లుల చేతుల మీదుగా ఒక్కొక్క క్షయ వ్యాధిగ్రస్తుడికి ఆరు చొప్పున న్యూట్రిషన్ కిట్లను అందించడం జరిగింది. క్షయ వ్యాధి చికిత్సలో సరైన పోషకాహారం ఎంతగానో అవసరం అని, ఈ న్యూట్రిషన్ కిట్లు వ్యాధిగ్రస్తుల త్వరగా కోలుకోవడానికి సహాయపడతాయని టిబి సూపర్వైజర్ రఫాయల్ తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ నేహా ఆమ్రిన్ మాట్లాడుతూ, క్షయ వ్యాధిగ్రస్తులు మందులతో పాటు పౌష్టికాహారం తీసుకోవడం చాలా ముఖ్యమని, ఇది వారి రోగనిరోధక శక్తిని పెంచి, చికిత్సకు వేగంగా స్పందించడానికి దోహదపడుతుందని అన్నారు. గ్రాన్యూల్స్ ఇండియా ఫార్మాస్యూటికల్స్ కంపెనీ అందించిన ఈ సహాయానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కిట్ల పంపిణీతో క్షయ వ్యాధిగ్రస్తులకు గొప్ప ఉపశమనం లభించిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.టిబి సూపర్వైజర్ రఫాయల్, డాక్టర్ నేహా ఆమ్రిన్, హెల్త్ విజిటర్ చిట్టెమ్మ కారం వెంకటేశ్వర్లు, మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ నాయకుని పెళ్లిరోజు వేడుకలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 29:

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు, చాకరి మెట్ల దేవాలయ మాజీ చైర్మన్, శివంపేట గ్రామ తాజా మాజీ వార్డ్, మండల జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ముఖ్య అనుచరుయుడు వంజరి కొండల్ దంపతుల 30 వ పెళ్లిరోజు వేడుకలను మండలంలోని సికిందలాపూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద నిర్వహించడం జరిగింది.సందర్భంగా దంపతులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన పబ్బ మహేష్ గుప్తా. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజా రమణా గౌడ్, మాజీ ఎక్స్ ఎంపిటిసి జంగం విజయ వెంకటేష్, కాముని నాగేష్ శివంపేట మండలం నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.



# తెలంగాణ రాష్ట్రసాధనలో జర్నలిస్టు పాత్ర ఎంతో కీలకం

టీజేఎఫ్ రజతోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు నినాదంతో తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 31 న హైదరాబాద్ లోని జలవిహార్ లో నిర్వహిస్తున్న 25 వసంతాల రజతోత్సవాల సంబురాల పోస్టర్లను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (%ఖఔజీ% )143 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ సమక్షంలో కుత్బుల్లాపూర్ అధ్యక్షులు సుధీర్ మంకాల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ గౌడ్ లు వేర్వేరుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం జర్నలిస్టులు పిడికిలి బిగించి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ నాయకత్వంలో, మారుతి సాగర్ సారథ్యంలో జరగనున్న రజతోత్సవ సంబరాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయ శేఖర్ గౌడ్,జగన్,మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యులు రంగు వెంకటేష్ గౌడ్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శివాజీ,మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దండపురం వెంకటేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, సీనియర్ జర్నలిస్ట్ కుంట అనిల్ కుమార్, టీయూడబ్ల్యూజె హెచ్ -143 కుత్బుల్లాపూర్ ప్రధాన కార్యదర్శి సింగిరెడ్డి కృష్ణారెడ్డి,టెంజు అధ్యక్షులు జనార్దన్ రెడ్డి,ఉపాధ్యక్షులు మాధవరెడ్డి,రవీందర్ రెడ్డి, గణేష్ రెడ్డి,రాజిరెడ్డి, రమణ,సంతోష్,సంతోష్ రెడ్డి,కృష్ణ పంతులు, బాన్సాద వెంకటేష్, జుట్టు సాయిలు, కళ్యాణ్,వెంకట ప్రసాద్ యెర్రం పెంటయ్య, అనంతరావు,శివ,సతీష్, నీరుడి శివ, పాండురంగం,పిట్ల శివ,ప్రసాద్ గౌడ్,రవి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి సబితా ఇంద్రారెడ్డి

ల్యాండ్ పోలింగ్ విధానం తీసుకురావాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కలిసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి తో పాటు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి.కిషన్ రెడ్డి, కల్వకుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గుర్క. జైపాల్ యాదవ్ ఉన్నారు... రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం,ఇబ్రహీంపట్నం,కల్వకుర్తి నియోజకవర్గాలకు చెందిన ఫార్మసిటీ భూముల అంశాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ప్రస్తావించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ గ హయాంలో కేటాయించిన భూములకు కంపైన్సేషన్ ఇవ్వాలని ఎకరానికి గుంట చొప్పున ఇల్ల జాగను ఇల్లు కట్టుకోవడానికి కేటాయించి పట్టాలివ్వడం జరిగిందని అదేవిదంగా భూములు తీసుకున్న అందరికి పట్టాలు అందజేయలేదని మిగతా వారందరు కూడా పట్టాలు అందజేయాలని అట్లాగే ప్లేస్మెంట్ కూడా చూపించాలని కలెక్టర్ కి వినతి పత్రాన్ని సమర్పించారు..ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే ఫార్మసిటీకి ఇచ్చిన భూములను తిరిగి వెనక్కి ఇచ్చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడం బాధాకరమన్నారు.కచ్చితంగా రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సబిత ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.ముందుగా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఆ భూములను తిరిగి రైతులకు అప్పగించాలనీ, ఆ తర్వాత ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.అంతేకాకుండా, గుర్రంగూడ, కురుమల్గూడ ప్రాంతంలో 70 సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్న రైతులకు భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వారికి నోటీసులు జారీ చేసి భూములు లాగేసుకోవడం సరైన పని కాదని, అట్టి భూములను ల్యాండ్పూలింగ్ విధానంలో తీసుకోవాలని కోరుతూ కలెక్టరికి ఫిర్యాదు చేశారు.కార్యక్రమంలో...బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బాధితులు తదితరులు పాల్గొన్నారు

# బడి తెరవక ముందే బడిలోకి పాఠ్యపుస్తకాలు..

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉపాధ్యాయుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు

తుప్పలి ఆనంద్ కుమార్ పిఎస్ హెచ్ఎంఎ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):




వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని విద్యా వనరుల కార్యాలయంలో బడి తెరవక ముందే బడిలోకి పాఠ్యపుస్తకాలు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అందజేయడం పట్ల తుప్పలి ఆనంద్ కుమార్ పిఎస్ హెచ్ఎంఎ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల బాగుకోసం ప్రజాపాలనలో బడి తెరవక ముందే బడిలోకి పాఠ్య పుస్తకాలను గురువారం మండల విద్యా వనరుల కేంద్రం నుండి మండలంలోని వివిధ పాఠశాలకు పాఠ్య పుస్తకాలను చేరవేయడం అనేది చాలా సంతోషకరమైన విషయం అన్నారు.ముఖ్యంగా సంపద కంటే జ్ఞానం ఉత్తమమైనదని ఎందుకంటే సంపదను మనం రక్షించాల్సి వస్తుంది కానీ జ్ఞానం మనల్ని రక్షిస్తుందని పేర్కొన్నారు.కావున మన విద్యాశాఖ మంత్రివర్యులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠ్యపుస్తకాలను ముందస్తుగా బడిలోకి చేర్పించడం అనేది న భూతో నా భవిష్యత్తు.కావున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి విద్యార్థుల,తల్లిదండ్రుల,మరియు ఉపాధ్యాయుల తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు వందనాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అలవేలు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీరంపల్లి, ఉపాధ్యాయులు సంతోష్,బాలకృష్ణ,రాములు,సిఆర్పిలు గంగ్య,మహిపాల్, రమేష్,రాజు,తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రతిభ పురస్కారాలు అందుకున్న సి ఓ ఈ విద్యార్థులు

ఉన్నత విద్య విభాగంలో తీగల ఆశ్రిత్,దుర్గం చరణ్ తేజ

ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)





మంచిర్యాల గత సంవత్సరం నీట్, జేఈఈ జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష ద్వారా దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన విశ్వవిద్యాలయలు,మెడికల్ కళాశాలలో సీట్లు సాధించి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఖ్యాతిని దేశవ్యాప్తం చేసిన విద్యార్థులను రాష్ట్ర ముఖ్యమంత్రి,ఏనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రతిభ పురస్కారాలను హైదరాబాద్ లోని బాబు జగ్జీవన్ రావు భవన్ లో ప్రదానం చేసి అభినందించారు.మంచిర్యాల జిల్లా నుండి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల (సి ఓ ఈ) బెల్లంపల్లి విద్యార్థులు ఎంపికయ్యి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రతిభ పురస్కారాలను అందుకున్నారు.జెఈ ఈ ద్వారా తీగల ఆశ్రిత్ సెంట్రల్ యూనివర్సిటీ హర్యానా లో కంప్యూటర్ సైన్స్ విభాగంలో సిట్ సాధించగా,దుర్గం చరణ్ తేజ మద్రాస్ ఐఐటీలో బయోలజికల్ సైన్స్ విభాగంలోసిట్ సాధించి విద్యానభ్యసిస్తున్నారు.స్పోర్ట్స్ విభాగంలో పొట్ట లక్ష్మి నరసింహ అండర్ 14 బిక్సింగ్ లో రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్, సాధించి అర్హత సాధించారు. గురుకుల ప్రతిభ పురస్కారాలను అందుకున్న విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్ రెడ్డి, కాళేశ్వరం జోనల్ అధికారి హెచ్.అరుణ కుమారి అభినందించారు.

# శాంతి భద్రతలు కేసుల పరిశోధన విషయంలో అప్రమత్తంగా ను పారదర్శంగా ఉండాలి

రామగుండం : పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్.

ప్రజా గొంతుక న్యూస్ ( ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)






మంచిర్యాల రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ నెలవారి సమీక్ష సమావేశంలో భాగంగా మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా నిరంతరం అప్రమత్తంగా వుండాలని ఐపీఎస్ పోలీస్ అధికారులకు సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, సూదీర్ఘకాలంగా పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ప్రధానం చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవడంలో అధికారులు సమయస్ఫూర్తి వ్యవహరిస్తూ దర్యాప్తు కోనసాగించాలి అని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులతో కలసి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. బక్రీద్ సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లలో అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. బక్రీద్ పండుగ సందర్భంగా పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించాలని సూచించారుతరుచుగా నేరాలకు పాల్పడే నేరస్థులపై సస్పెక్ట్, రౌడీ షీట్ల తెరవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించి ముందస్తు సమాచారాన్ని సేకరించాల్సి వుంటుందని పోలీస్ అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారితో స్నేహపూర్వకంగా వుండాలని భాధ్యయుతంగా విధులు నిర్వహిస్తూ బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఏం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# వివక్షతపూరితంగా మాట్లాడిన హర్షినిని విధుల నుండి వెంటనే తొలగించాలి

ఎస్సీ గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిని బాధ్యత రహితమైన మాటల పట్ల వెంటనే క్షమాపణ చెప్పాలి

ప్రగతిశీల మహిళా సంఘం ( పి ఓ డబ్ల్యు ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వై గీత

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)



ఎస్సీ గురుకులల సెక్రటరీ అలుగు వర్షిణి బాధ్యత రాయితమైన మాటల పట్ల వెంటనే క్షమాపణ చెప్పాలి. పేద విద్యార్థుల పట్ల వివాక్షిత పూరితంగా మాట్లాడినటువంటి అడుగు వర్షిణిని విధుల నుండి వెంటనే తొలగించాలని ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వై గీత అన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల విద్యాసంస్థల సెక్రటరీ ఆఫీసర్ అలుగు హర్షిని ప్రిన్సిపల్ సమావేశంలో విద్యార్థుల చేత టాయిలెట్లు కడిగిస్తే తప్పు లేదని అనడం అత్యంత వివాదాస్పదమైన వివక్షతతో కూడిన విషయం సెక్రెటరీ అలుగు హర్షిని కి చిత్తశుద్ధి ఉంటే తన కార్యాలయాన్ని తనే శుభ్రం చేసుకొని తన కార్యాలయంలోని టాయిలెట్స్ అన్నింటిని శుభ్రం చేసి చూపించాలి పేద విద్యార్థులకు అత్యంత నాణ్యమైన విద్య ఆరోగ్యకరమైన బోధన పరిశుభ్రమైన పరిశ్రమను కల్పించే లక్ష్యంతో ఏర్పర్చిన గురుకుల పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాల్సింది పోయి విద్యార్థులతో మరుగుదొడ్లు శుభ్రం చేయించకపోవడం మా బాధ్యత రాహిత్యం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి బయో టాయిలెట్లను ఏర్పాటు చేయాలి కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగించి పరిశుభ్రమైన పరిసరాలను అత్యంత విలువైన భావి భారతమైన పౌరులను తయారుచేసే గురుకులాల మీద ఖర్చు చేసే ప్రతి రూపాయి దేశాభివృద్ధిలో భాగమేనని గ్రహించాలి నిరుపేద విద్యార్థుల విద్య అభివృద్ధి పైన శ్రద్ధ పెట్టాల్సింది పోయి కక్షపూరితంగా వివక్షపూరితమైనటువంటి మాటలు మాట్లాడడం బాధ్యతరహితమైనటువంటి మాటలను బేసరత్తుగా వెనక్కి తీసుకోవాలి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పి ఎస్సీ గురుకులాల సెక్రెటరీ అలుగు హర్షిని తన విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

# ఆకుల మైలారం రాచులూరు గ్రామాలలో

## లబ్ధిదారులకు పట్టలు అందజేసిన దేప భాస్కర్ రెడ్డి


ఆకుల మైలారం గ్రామంలో 51 అలాగే రాచులూరు గ్రామంలో 35 మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేసి ముగ్గు పోయించడం జరిగింది ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలోని ఆకులమైలరం గ్రామంలో 51 ఇండ్లు మరియు రాచలూరు గ్రామాలలో 35 ఇండ్లకు తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి అనంత రం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు %ఒ% టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ ,సరికొండ మల్లేశ్,సరికొండ జగన్,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అన్దేకర్ సురేందర్,దాంతోజు నరసింహ చారి,శ్రీశైలం,గుర్రం బాబు ,రావుల సురేష్,అశోక్ ,చంద్రయ్య ,రాజు మాజీ ఉపసర్పంచ్ రామ్ రెడ్డి,రావుల జంగయ్య,గుర్రం యాదయ్య,ఆలం శ్రీకాంత్ ,రావుల సత్యం,గుర్రం,రజినీకాంత్ ,పాల రాజు ,గొరిగె పవన్,గుర్రం శివ ,పాండు,మల్లేష్,అమరేందర్శివ,గండు సూరి,సత్యం,నరసింహా ,వెంకటేష్ ,లాడే శ్రీశైలం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# విజయలక్ష్మి అలియాస్ భూమిక కు నివాళులర్పించిన కానం ప్రేమ్ కుమార్ గౌడ్

విజయలక్ష్మి అలియాస్ భూమిక కు వేముల్నర్వ గ్రామంలో కుటుంబ సభ్యుల ఘన నివాళి
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



ఈ నెల 21 నా ఛాతీష్గడ్ నారాయణపూర్ లో జరిగిన ఎన్కౌంటర్ లో కేశంపేట మండలం వేణుల్నర్వ గ్రామానికి చెందిన విజయలక్ష్మి అలియాస్ భూమిక మృతిచెందిన విషయం తెలిసిందే. ఆమె మృతదేహాన్ని తీసుకురావటానికి కుటుంబ సభ్యుల చేసిన ప్రయత్నాలు కూడా చూసాము. ఆఖరికి పోలీసులు ఆ శవాన్ని ఇవ్వకుండా వాళ్ళే అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని మంటగలిపిన ఘటన కూడా చూసాము. వీటిని వ్యతిరేకిస్తూ షాద్ నగర్ లో ప్రజాసంఘాల నిరసనలు కూడా జరిగాయి.. విజయలక్ష్మి అలియాస్ భూమిక శవాన్ని తీసుకురాలేక కనీసం ఆఖరి చూపు కూడా చూసుకోకుండా బాదాప్త హృదయాలతో తిరిగి వచ్చిన కుటుంబ సభ్యులు, బంధువులు ఈరోజు ఆమె చిత్ర పటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్, నరేందర్ గౌడ్, నర్సింలు గౌడ్, వన్నాడ శివ గౌడ్ , సాయి కిరణ్ గౌడ్ బంధు మిత్రులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో విద్యుత్ దీపాలు లేక అవస్థలు.

మండలంలో చినుకు పడితే విద్యుత్ కోతలే. పట్టించుకునే వారు లేక ఆందోళనలో ప్రజలు
తిరుమలయపాలెం ప్రజా గొంతుక న్యూస్.



ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పలు గ్రామాల్లో వీధి దీపాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో ఇళ్లలో నుంచి బయటకు రావాలంటేనే కష్టంగా ఉందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.. ప్రధానంగా మండల పరిధిలోని. హస్నాబాద్ గ్రామంలో. గత ప్రభుత్వం కట్టించినటువంటి డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో వీధి దీపాలు లేక అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు రాత్రి సమయంలో ఇళ్లలో నుంచి బయటకు రావాలంటే తీవ్ర భయాందోళ చెందుతున్నట్లు. చెప్పుకొస్తున్నారు రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం వర్షాలు అధికంగా కురుస్తుండంతో పాటు, పగలు ఎండ వేడిమి కూడా అధికంగా ఉండడంతో విషపురుగులు ఎక్కువ గా గ్రామాల్లోకి వస్తున్నట్లు చెబుతున్నారు. మండలంలో చినుకు పడితే విద్యుత్ కోతలే. మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో. ముత్యమంత చినుకుబడితే చాలు గంటలకొద్దీ రాత్రి సమయంలో విద్యుత కోతలు కూడా అధికంగా ఉన్నాయని చెబుతున్నారు. దీంతో వృద్ధులు చిన్నపిల్లలు బాలింతలు రాత్రి సమయంలో ఇంట్లో ఒక్క పూతకి తీవ్ర అస్వస్థతకు గురైనట్టు తెలుస్తుంది ఏమి చేయాలో ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామాల్లో వీధిదీపాలు, ఏర్పాటు చేయాలని కోరుతున్నారు, రాత్రి సమయంలో విద్యుత్ అంతరాయం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు,

# నాగిరెడ్డిపల్లిలో భూమిపూజ :నడికుడ శివ

కాంగ్రెస్ రాజ్యంలోనే సొంత ఇంటి కల గ్రామాలలో ఇందిరమ్మ రాజ్యం..!
ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఈ రోజు ఇంద్రమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు శశికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా కంచె జయసుధ మాట్లాడుతూ, ఇందిరమ్మ సొంత ఇంటి కల ఇప్పుడు నిజమవుతుంది,అని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు:మహేశ్వరం నియోజకవర్గ ఐఎన్టీయుసి కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ,ఇంద్రమ్మ కమిటీ ఉపాధ్యక్షులు నడికుడ యాదయ్య మరియు గ్రామ శాఖ అధ్యక్షులు నడికుడ,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కొండూరు గణేష్,గ్రామ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నడికుడ కార్తీక్,శేఖర్,రోహిత్,కొండూరి జంగయ్య, ఏర్పుల యాదయ్య,కంచె నరసింహ,తిమ్మాపూర్ చెన్నకేశవులు కారోబార్,సోషల్ మీడియా ప్రతినిధి ఎర్ర నవీన్ కుమార్ అమీర్‌పెట్ ఈ కార్యక్రమం గ్రామస్థులందరిలో ఆనందాన్ని కలిగించింది. ఇంద్రమ్మ ఇళ్ల ప్రాజెక్టు ద్వారా పేదవారికి నివాస వసతి కల్పన చేస్తూ ప్రభుత్వం ఎంతో గొప్ప పని చేస్తోంది.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేత.

తిరుమలాయపాలెం ప్రజాగొంతుక న్యూస్.

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలేం మండల పరిధిలో హస్నాబాద్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు హామీల్లో భాగంగా ఒకటి ఇందిరమ్మ ఇళ్లు , హామీలో భాగంగా. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను మాజీ సర్పంచ్. బొబ్బిలి భరత్ చంద్ర, కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణ చేతుల మీదగా గురువారం . గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 11 మంది లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు, ఈ సందర్భంగా వారు.మాట్లాడుతూ, ఇందిరమ్మ ప్రభుత్వం అంటే పేదోడి ప్రభుత్వం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో. హస్నాబాద్ గ్రామానికి 13ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు. నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని తెలిపారు. నిర్ణీత సమయంలో ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని సూచించారు,ఈ కార్యక్రమంలో. గ్రామ కార్యదర్శి ప్రణిత,కాంగ్రెస్ నాయకులు, బండారి పాపిరెడ్డి, కొత్తపల్లి వెంకటారెడ్డి, మందడి సీతారాం రెడ్డి,వంటి కొమ్ము బిక్షం రెడ్డి,మోటపోతుల శ్రీనివాస్, నారెడ్డి పిచ్చిరెడ్డి, పల్ల గోపి, పల్లి శ్రీనివాసు, పల్లి రమేష్, మగీ మధు, మగీ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు,







# పుట్టు పాంచాల కార్యక్రమంలో పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)



పరిగి నియోజకవర్గ,పరిగి మండల పరిధిలోని,జాపర్ పల్లి గ్రామంలో ఉపాధ్యాయులు వెంకయ్య గారి కూతురు పుట్టు పాంచాల కార్యక్రమంలో పాల్గొని చిన్నారీని ఆశీర్వదించిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డివారితో పాటు ఈ కార్యక్రమంలో పరిగి మాజీ ఏఎంసి చైర్మన్ సురేందర్ కుమార్, పరిగి మండల అద్యక్షులు ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి జేఏసీ రవి ఉపాధ్యాయులు శ్రీనివాస్ అనంతయ్య, మంచన్ పల్లి శ్రీనివాస్ స్థానిక నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 24 ఏళ్ల యువతి అదృశ్యం

శంషాబాద్ కు సర్టిఫికెట్స్ తీసుకొస్తా అని ఇంటికి రాకపోవడంతో పహడిషరీఫ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జెల్ పల్లి పహాడీ షరీఫ్ పోలీస్ పరిధిలోని జల్పల్లి గ్రామానికి చెందిన బామండ్ల భవాని (24) అనే యువతి అదృశ్యం.బుధవారం ఉదయం 9 గంటల సమయంలో గౌతమి కళాశాల, శంషాబాద్‌కు సర్టిఫికెట్లు తీసుకునేందుకు వెళ్లిన యువతి తిరిగి ఇంటికి రాలేదని తల్లి బామండ్ల బాలమణి ఫిర్యాదు చేశారు.యువతి ఫోన్ స్విచ్ ఆఫ్‌గా ఉండగా,బంధువుల వద్ద వెతికినప్పటికీ సమాచారం లభించలేదని తెలిపారు.ఆమెను ఓ మహేష్ అనే యువకుడు తీసుకెళ్లి ఉండవచ్చన్న అనుమానంతో ఫిర్యాదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.యువతి ముఖ ఆకారం ఓవల్,రంగు తెలుపు,ఎత్తు 5.2 అడుగులు,తెలుగు మాత్రమే మాట్లాడగలదని తెలిపారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కాంగ్రెస్ తోనే..పేదవాడికి న్యాయం జరుగుతుంది

పెండ్యాల గ్రామంలో ఇంద్రమ్మ ఇల్లు మంజూరు:నరేందర్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో.. పేదోడి కళ్ళల్లో ఆనందం
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెండ్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రతి ఒక్క వ్యక్తికి గౌరవంతో నివసించే ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలతో,మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు కె.ఎల్.ఆర్. కృప కృషితో ఇంద్రమ్మ ఇల్లు పథకం అమలు వేగంగా కొనసాగుతోంది.ఈ క్రమంలో పెండ్యాల గ్రామపంచాయతీలో ఇంద్రమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి,జగన్మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి జంగయ్య,బాలరాజ్,అంజయ్య, విజేందర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి మరియు ఇంద్రమ్మ కమిటీ మెంబర్లు అంజయ్య, బాలకృష్ణ,మున్వార్,మాజీ ఉపసర్పంచి గౌస్,యాచారం లలిత,నరసింహ,యాదయ్య,మాజీ వార్డ్ మెంబర్ జంగయ్య తొంట నరసింహ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో ఆనందం కలిగించింది.ఇంద్రమ్మ ఇల్లు పథకం ద్వారా పేదలకు మౌలిక అవసరమైన నివాసం కల్పిస్తూ,సామాజిక న్యాయానికి దోహదపడుతుంది.

# అభివృద్ధి పేరుతో అక్రమార్కులకు కాసుల వర్షంకురిపిస్తున్నమట్టి దందా

ధర్మ సమాజ్ పార్టీ నాయకులు రాకేష్ రేగుంట

ప్రజా గొంతుక న్యూస్ ( ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం టేకుమట్ల గ్రామం ఎర్ర చెరువులో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని ధర్మసమాజ్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గం నాయకులు రాకేష్ రేగుంట పేర్కొన్నారు రైతుల పంట పొలాలకు ఉచితంగా ఇవ్వాల్సిన మట్టిని పట్టణాలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు అధికారుల పర్యవేక్షణ లోపం అక్రమంగా, నిబంధనలకు విరుద్ధంగా 5 కిలో మీటర్ల పరిధిలో పోయాల్సిన మట్టిని దూరప్రాంతాలకు తరలిస్తున్న వ్యాపారులు సమాచారం అందించిన పట్టించుకోని అధికారులు నోట్ రైతులకు అవసరం లేదు అని అంటేనే మంచిర్యాలకు తీసుకెళ్ళి అమ్ముకుంటున్నారు అని అంటున్న అధికారులురైతు లకు మట్టి పోయాలి అంటే ఇరిగేషన్ అధికారుల అనుమతి, పట్టా పెపర్స్ అవసరం అంటున్న అదికారులు, సరే అలా అయిన పర్వాలేదు అని ఇరిగేషన్ అధికారి గారికి ఫోన్ చేసినా ఎత్తరు, కలవడానికి వెళ్లిన అందుబాటులో ఉండరూ మరి రైతుకు ఉపయోగం ఏం ఉపయోగమని పేర్కొన్నారు



GOVERNMENT OF TELANGANA
IRRIGATION & CAD DEPARTMENT

From
R. Praveen Kumar, M.Tech.,
Dy. Executive Engineer, I&CADD.,
Irrigation Sub Division No. 3, Jaipur.

To
The Mandal Panchayat Officer,
Jaipur Mandal,
Mancherial District.

Lr. No. DEE/ISD3/Jaipur/ 33 Dated: 24-05-2025.

Sir,

Sub :- I&CAD Department – Minor Irrigation - CSR 2025-26 – Infrastructure Developmental works under CSR Programme 2025-26 - Mancherial District – Sanction of (2) works with an estimated cost of Rs.50.80 Lakhs in Chennur Constituency – Administrative Sanction – Orders Issued - Desilting of water bodies in Jaipur Mandal – Request for informing the farmers for utilization of the excavated silt in their fields or any dumping areas – Reg.

Ref :- 1. District Collector, Mancherial Proceeding No. Plg.I/ 24/ CSR/ STPP/ CHE-AC/ I&CADD/ 2025, Dt. 12-05-2025.
2. SE/IC/ Bellampally Agreement No. 06 & 07 /2025-26, Dt. 23-05-2025.

@@@@@

It is to inform that, vide ref 1st cited, the District Collector, Mancherial has accorded administrative sanction for the following desilting works in Jaipur Mandal and also instructed to complete the works before monsoon.

| S.No. | Name of Work | Probable area for utilization at 0.15m depth |
|---|---|---|
| 1) | Desilting of Erra Cheruvu, Yelkanti(V), Jaipur(M), Mancherial District. | 23 Acres. |
| 2) | Desilting of Erra Cheruvu, Tekumatla(V), Jaipur(M), Mancherial District. | 21 Acres. |

The above works are tendered and agreement concluded vide ref 2nd cited. Any useful soil from the desilting works will be supplied to the farmers with in a distance of 5 Km from the tank up to an extent as mentioned above.

Therefore, it is requested to instruct the concerned to inform the needy farmers or identify suitable dumping areas in government lands in a radius of 5km of the above tanks for disposing of the excavated silt.

This is for favor of information and for taking further necessary action.

Sd/-
Dy. Executive Engineer, I&CADD.,
Irrigation Sub Division No. 3, Jaipur



# కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి!

విప్రో యాజమాన్యాన్ని తీరును ఖండించిన నడికుడ శివ.

కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గంలో మహేశ్వరం మండల కేంద్రంలో.. విప్రో కంపెనీ నిర్వహణ తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఐ ఎన్ టియుసి కార్మిక శాఖ మహేశ్వరం అధ్యక్షుడు నడికుడ శివ.విప్రో సంస్థలో పని చేస్తున్న కార్మికులు వేతన పెంపు కోసం విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో,యాజమాన్యం పట్ల అన్యాయంగా వ్యవహరించి,ఉద్యోగాల నుండి తొలగించిందని ఆయన పేర్కొన్నారు.ఈ చర్యలను తీవ్రంగా ఖండించిన నడికుడ శివ,వేతన పెంపు అడగడమే ఏ కర్మచర్యనా? కార్మికుల హక్కుల కోసం మాట్లాడిన వారిని తొలగించడం మానవత్వానికి,శ్రమ చట్టాలకు విరుద్ధం.బాధితులను వెంటనే తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని కోరుతున్నాం.లేకపోతే కార్మిక సంఘాల పరమైన పోరాటం తప్పదు,అని హెచ్చరించారు.అతను మాట్లాడుతూ, ప్రతి కార్మికునికి న్యాయం జరగే వరకు ఐఎన్ టియుసి వెంట నిలుస్తుందని హామీ ఇచ్చారు.కార్మికుల ఐక్యతే బలమని, అందరూ సంఘటితంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

# పంటలకు కనీస మద్దతు ధరను పెంచిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

బిజెపి అధ్యక్షులు కైరంకొండ అశోక్ నేత ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




కేంద్ర ప్రభుత్వం 2025-26 ఖరీఫ్ సీజన్‌కు 14 పంటల కనీస మద్దతు ధరను పెంచింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన బుధవారం దిల్లీలో సమావేశమైన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఈ మేరకు నిర్ణయం తీసుకొంది. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ నేత ఆధ్వర్యంలో 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలను పెంచిన కేంద్ర ప్రభుత్వానికి, భారత ప్రధాని మంత్రి నరేంద్రమోదీ చిత్ర పటానకి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పంటల కనీస మద్దతు ధరల పెంపు వివరాలు: 1)వరి: క్వింటాల్‌కు 69 పెంపు, 2)జొన్నలు: 328 పెంపు, 3)సజ్జలు: 150 పెంపు, 4)రాగులు: 596 పెంపు, 5)వేరుశెనగ: 480 పెంపు, 6)మొక్కజొన్న: 175 పెంపు, 7)కందిపప్పు: 450 పెంపు, 8)పెసర్లు: 86 పెంపు, 9)మినుములు: 400 పెంపు, 10)పొద్దుతిరుగుడు: ?441 పెంపు, 11)సోయాబీన్: 436 పెంపు, 12)కుసుములు: ?579 పెంపు, 13)ఒలిసెలు: ?820 పెంపు, 14)పత్తి క్వింటాల్‌కు 589 రూపాయలుగా కేంద్ర ప్రభుత్వం పెంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, రమనగోని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, చినుకుని మల్లేష్ యాదవ్, ఆలె చిరంజీవి, ఊ దుగు వెంకటేశం గౌడ్, రీక్కల సుధాకర్ రెడ్డి, కట్ట కృష్ణ, పబ్బతి శేఖర్ గౌడ్, దిండు భాస్కర్, తోకల సాయి, బుడ్డ సురేష్, బర్మా నాగరాణి, కాసుల వెంకటేశం, వనం ధనంజయ, కడారి ఐలయ్య యాదవ్, పబ్బు వంశీ గౌడ్, అల్మాస్పేట గౌతం, అమృతం దశరథ, కడవేరు పాండు, , పాలెం అశోక్ గౌడ్, గుండెబోయిన వేణు యాదవ్, పర్నే గాయత్రి రెడ్డి, గోపనబోయిన లింగస్వామి యాదవ్, ఒరగంటి భాను గౌడ్, మలిగే రవి, కంచర్ల వెంకట్ రెడ్డి, బదుగు ధనుంజయ, పోలోజు భాస్కరాచారి, పర్ని శేఖర్ రెడ్డి, వనం హరికృష్ణ, బాతరాజు లింగస్వామి, బొడ్డు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగాతరలిస్తున్నఆవుల పట్టివేత

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తంగడిపల్లి ఎక్స్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా టాటా ఇంట్రా మినీ డీసీఎం నెంబర్ టీఎస్ 29 టిబి 9291 లో ఆవులు కనిపించాయని, ఆరా తీయగా.వాటికి ఎలాంటి అనుమతి లేదని గుర్తించమన్నారు. కోదాడ సంత నుండి హైదరాబాద్ కు అక్రమంగా తరలిస్తున్న(11) ఆవులను బహుదూర్‌పురాలోని స్లాటర్ హౌస్‌కు తరలిస్తున్నట్లుగా నిందితులు తెలిపారన్నారు. పశువులను హైదరాబాద్ లోని గోషాలకు తరలించమన్నారు. పశువులను క్రూరంగా తాళ్లతో కట్టి వేయడంతో పాటు పశువులకు ఆహారం, నీరు అందించకుండా రవాణా చేస్తున్నట్లు తెలిపారు. నిందితులు వాహన డ్రైవర్ డ్రైవర్ 1) షేక్ అషీఫ్ (26) కోదాడ, 2) శ్రీకొండ వీర కృష్ణ, (20) కోదాడ, 3) కుంభజాడ సాయి (28) కోదాడ కు చెందిన వారిగా గుర్తించి వారిపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మన్మథ కుమార్ తెలిపారు.

# బీజేపీ మున్సిపల్ ఉపాధ్యక్షులుగా గుండెబోయిన వేణు యాదవ్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




బీజేపీ చౌటుప్పల్ మున్సిపల్ నూతన కమిటీ విస్తరణలో భాగంగా గురువారం నూతన కమిటీని మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ప్రకటన చేశారు. ఈ కమిటీలో భాగంగా బీజేపీ మున్సిపల్ ఉపాధ్యక్షులుగా తంగడపల్లికి చెందిన గుండెబోయిన వేణు యాదవ్ ను నియమించారు.నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుండెబోయిన వేణు యాదవ్ మాట్లాడుతూ వారి ఎన్నికకు సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజులలో బీజేపీ బలోపేతం కోసం కృషి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు చినుకని మల్లేష్ యాదవ్,జిల్లా కార్యదర్శి చిరంజీవి,మండల అధ్యక్షులు కె అశోక్,అసెంబ్లీ కన్వీనర్ డి. బిక్షం,రమణగోని శంకర్, కె. ఐలయ్య,బి సత్యం, డి భాస్కర్, కె కృష్ణ, పి వంశీ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోస్టర్ పాయింట్ వెరిఫికేషన్ పై సంతృప్తి

ప్రజా గొంతుక న్యూస్, మే 29/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా సింగరేణి సంస్థ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎస్‌టి కమిటీ చీఫ్ లైసన్ ఆఫీసర్ వి.కృష్ణయ్య గురువారం కొత్తగూడెం ఏరియా జి.ఎం. కార్యాలయాన్ని సందర్శించారు. రోస్టర్ పాయింట్ వెరిఫికేషన్ నిమిత్తం ఆయన ఈ పర్యటన చేపట్టారు.సెంట్రల్ ఎస్‌టి కమిటీ చీఫ్ లైసన్ ఆఫీసర్ వి.కృష్ణయ్య, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ %ఁ% జి.ఎం. (ఓసిపి'ఎస్) కార్పొరేట్ ఎం. తిరుమల్ రావు మరియు ఇతర రోస్టర్ పాయింట్ వెరిఫికేషన్ సభ్యులు కలిసి కొత్తగూడెం ఏరియాలోని ఎస్‌టి ఉద్యోగుల పదోన్నతులకు సంబంధించిన రోస్టర్ పాయింట్ రిజిస్టర్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రోస్టర్ నియమావళి ప్రకారం పదోన్నతులు జరుగుతున్నాయో లేదో అని సంబంధిత అధికారులతో సమీక్షించారు. తనిఖీ అనంతరం, రోస్టర్ రిజిస్టర్ల పనితీరు పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, కొత్తగూడెం ఏరియా డి.జి.ఎం. (పర్సనల్) బి. శివ కేశవరావు వారికి కావాల్సిన అన్ని వివరాలను అందించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌టి కమిటీ చీఫ్ లైసన్ ఆఫీసర్ %ఁ% జి.ఎం. (ఇల్లందు) వి.కృష్ణయ్య, జనరల్ సెక్రటరీ బి.నాగేశ్వరరావు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ %ఁ% జి.ఎం. (ఓసిపి'ఎస్) కార్పొరేట్ ఎం. తిరుమల్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.పంతుల, డి.జి.ఎం. (పర్సనల్) బి. శివ కేశవరావు, డి.జి.ఎం. (ఐఈడి) ఎన్. యోహన్, ఏరియా ఎస్టేట్ ఆఫీసర్ బి. తౌర్య, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి. సంఘమిత్ర, ఏరియా లైజన్ ఆఫీసర్ బి. రామదాసు, ఏరియా ప్రెసిడెంట్ అజ్మీర శ్రీనివాస్, ఏరియా సెక్రెటరీ వి.హీరాలాల్, పర్సనల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ డి. కిశోర్ కుమార్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు. ఈ పర్యటన ద్వారా ఎస్‌టి ఉద్యోగుల పదోన్నతుల్లో పారదర్శకత, నిబంధనల అమలు పట్ల గిరిజన సంఘం తన నిబద్ధతను చాటుకుంది.



# నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవము కార్యక్రమంలో పాల్గొన్నవెన్‌రెడ్డిరాజు దంపతులు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని ఎస్,యం రెడ్డి గార్డెన్ లో మల్లె నర్సిరెడ్డి మున్నీ కుమారుడు,కుమార్తె లకినూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం ఏర్పాటు చేయడం జరిగినది.ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు పాల్గొన్నారు.



# ఓ మిత్రమా.. ఈ పరమార్థం తెలుసుకో...

జడ్జి తీర్పు రాస్తే
ఒకరికి ఉరి..
న్యాయమూర్తి గుండెలో
ఆరని సెగ..
రాస్తున్న పెన్నులో
సిరా ఆవిరి..!
బిబిబిబిబిబిబి
రహదారికి ఎంత క్షమ..
గుండె మీద తంతున్నా
చేరుస్తుంది గమ్యం..
బిబిబిబిబిబిబిబి
కిడ్నీ అమ్మితే ఒకరి కృతజ్ఞత..
బాగయ్యే అమ్మ రుగ్మత..
బిబిబిబిబిబిబిబి
ఈరోజు చేసిన
ఇడ్లీ వడలు అమ్ముడైపోతే
నేటి రాబడి రేపటికి పెట్టుబడి
బిబిబిబిబిబిబి
పెళ్లి సంబంధం కోసం
తిరుగు..
ఎన్నో చెప్పుల జతలు అరుగు..
ఒకనాడు అమ్మాయి తండ్రికి..
ఇప్పుడు అబ్బాయి నాన్నకి..!
బిబిబిబిబిబిబి
చాన్నాళ్ళయింది
ఇంకు పెన్ను తీసి..
రాస్తుంటే సిరాబుడ్డి కళ్లలో
ఆనందాల తడి..
బిబిబిబిబిబిబి
పెళ్లి అవుతోంది..
బంధువులు
సగం తాగి వదిలేసిన మజా..
పనోళ్ల ఇంట్లో పిల్లలకు
మరునాడు మజా..
బిబిబిబిబిబిబి
నిరుద్యోగికి ఎన్నో కడుపు నిండని రోజులు..
వచ్చే ఉద్యోగం చెయ్యడానికి
పనికిమాలిన పోజులు..!
బిబిబిబిబిబిబిబి
పెట్రోల్ ఖరీదు పెద్ద నోట్లలో..
డిజిటల్ మాయలో
కనపడని చిల్లర కోట్లలో..!బిబిబిబిబిబిబి
వినాయక చవితి సందట్లో..
డీజే సౌండ్లతో
ప్రాణాలు గుప్పిట్లో..
బిబిబిబిబిబిబిబి
ముగిసిన పశువు కత..
యజమాని రుణం
చెప్పుల జత..
సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్

# చౌతుప్పల్ బిజెపి మున్సిపాలిటీ కమిటీ ని ప్రకటించిన కడారి కల్పన యాదవ్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ అధ్యక్షులు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో చౌటుప్పల మున్సిపాలిటీ కమిటీ ప్రకటించడం జరిగింది. ఉపాధ్యక్షులుగా పాలెం అశోక్ గౌడ్, గోశిక నీరజ నేత, నల్ల శివప్రసాద్ యాదవ్, గుండెబోయిన వేణు యాదవ్, వంగాల రమాకాంత్ గౌడ్ ప్రధాన కార్యదర్శులుగా తోకల సాయికుమార్ ముదిరాజ్, బుడ్డ సురేష్ కార్యదర్శులుగా ముత్యాల పుష్పారెడ్డి, పర్నే గాయత్రీ రెడ్డి, మలిగే రవి రజక, గోపన బోయిన లింగస్వామి యాదవ్ కోశాధికారిగా ఊదరి రంగయ్య మాదిగ గారిని నియమించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగాచిడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య, రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మలేష్ యాదవ్, బాతరాజు సత్యం,మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, కట్ట కృష్ణ,ఆలె చిరంజీవి, దిండు భాస్కర్ గౌడ్, ఉడుగు వెంకటేశం గౌడ్, కాసుల వెంకటేశం గౌడ్,వనం ధనంజయ, కడారి ఐలయ్య యాదవ్, కడవేరు పాండు, అమృతం దశరథ, పబ్బతి శేఖర్ గౌడ్, పబ్బు వంశీ, కంచర్ల వెంకట్ రెడ్డి, గుండపల్లి వెంకట్ రెడ్డి, పర్నే శేఖర్ రెడ్డి,ఒరగంటి భాను తదితరులు పాల్గొన్నారు

# తక్కువ పెట్టుబడితో అధికలాభాలుఅర్జించే పద్ధతులు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం లోని స్వాముల వారి లింగోటం గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అధ్యక్షతన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ప్రొఫెసర్. జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ సుజాత,డాక్టర్ వాణిశ్రీ వ్యవసాయ%శీ%లో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే పద్ధతులు మరియు తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుట అవసరం మేరకు రసాయనాలను వినియోగించడం ఎరువులు, పురుగు మందులు కొన్నపుడు వాటి రసీదులను పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్రపరిచుకోవటం, సాగునీటిని ఆదా చేసే మార్గాలను మరియు పంట మార్పిడి,చెట్లను పెంచుట వరి,పత్తి మరియు కంది పంటలలో తీసుకోవలసిన సస్య రక్షణ గురించి, మేలైన విత్తన వంగడాల గురించి, భూసారా పరీక్షల ప్రాముఖ్యత, గురించి వివరించడం జరిగింది. వరి కొయ్యలను తగులబెట్టకుండా భూమిలో కలియ దున్నాలని తెలియజేశారు.,ప్రతి రైతు భూసార పరీక్ష చేసుకోవాలని మరియు భూసారా పరీక్ష ఫలితాల ఆధారంగా మాత్రమే ఎరువులు వాడాలి అన్నారు.ముఖ్యంగా వరి లో సుడిదోమ నివారణకు కాలి బాటలు తీయడం, కాండం తొలిచే పురుగు నియంత్రణకు లింగాకర్షక బుట్టలు పెట్టడం, నాటిన 15 రోజుల లోపు గుళికలు వేసుకోవటం, పత్తి లో రసం పీల్చే పురుగు ల నివారణకు కాండం పూత పద్ధతి వంటి సస్యరక్షణ చర్యలు చెపట్టాలని తెలీయ జేశారు. మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు గారు,రైతు నమోదు కొరకు ఏ ఇ వో (వ్యవసాయ విస్తరణ అధికారి) ని సంప్రదించి త్వరగా పూర్తి చేయాలన్నారు.మరియు. పచ్చి రొట్ట ఎరువైన జీలుగ విత్తనాలు సబ్సిడీ పై అందుబాటులో ఉన్నాయని వాటిని వేసుకొని భూసారాన్ని పెంచు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి ఎమ్ శంకరయ్య, ఉద్యాన శాఖ ఎఫ్ ఓ హరీష్ పి ఏ సి ఎస్ మాజీ చైర్మన్ అంజయ్య మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# నగేష్ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ).





మునుగోడు నియోజకవర్గం గట్టుపల్ కేంద్రంలో నగేష్ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం కకునూరి నగేష్ ఉదయం తెల్లవారుజామున మరణించారు. ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికుల కోసం, కర్షకుల కోసం, ప్రజల కోసం నిరంతరం పోరాడే వారని ఆయన అన్నారు. సిపిఎం పార్టీలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులుగా, సిఐటియు మండల కన్వీనర్ గా,సిఐటియు జిల్లా కమిటీ సభ్యులుగా పనిచేశారని ఆయన అన్నారు. ఆయన మరణం సిపిఎం పార్టీకి తీరని లోటని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక కార్యకర్త కృషి చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నగేష్ కుటుంబానికి సిపిఎం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన అన్నారు.అనంతరం వారి కుటుంబానికి సిపిఎం పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా, సిపిఎం పార్టీకి కట్టుబడి ఉండేవారని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, మాజీ సర్పంచ్ మల్గే శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ గొరిగే సత్తయ్యసిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, చాపల మారయ్య, సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం సీనియర్ నాయకులు మొగుదాల వెంకటేశం, కర్నాటి సుధాకర్, పగిళ్ల బిక్షం,ఎండి రబ్బాని, కర్నాటి వెంకటేశం, ఏర్పుల సైదులు, రాచమల్ల వెంకటరెడ్డి,పెద్దగాని నరసింహ, వల్లూరి శ్రీశైలం, అచ్చిన శ్రీనివాస్,బుచ్చిరెడ్డి, అచ్చిన బీరప్ప, సైదులు, కే. శంకర్, కే.శ్రీను, బి.యాదయ్య, ముత్యాలు, పెద్దులు, రాములు, శ్రీశైలం, కృష్ణయ్య, శ్రీకాంత్, రాములు, వెంకటేశం, యాదయ్య, యాదిరెడ్డి, గుంటోజు విశ్వనాథం, అబ్బయ్య, శంకరప్ప, వీరమల్ల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కార్మికులకు రోజు కూలీ 600 రూపాయల 200 రోజుల పని దినాలు కల్పించాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులకు రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని ఈ నెల 30న కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాకు వందలాదిగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు తరలి రావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు పిలుపునిచ్చారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చౌటుప్పల మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని పంతంగి గ్రామాలలోని ఉపాధి హామీ పని ప్రదేశాలను సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం సైదులు పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు వారం వారం డబ్బులు చెల్లించకపోతే తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకుంటారని ప్రశ్నించారు. పేరుకు ప్రభుత్వము రోజు కూలీ 307 రూపాయలు నిర్ణయించిన 150 నుండి 230 రూపాయలు దాటడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా కొలతలతో సంబంధం లేకుండా నిర్ణయించిన రేటు కాకుండా రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 6 కోట్ల పని దినాలు అవసరము ఉంటే మోడీ ప్రభుత్వం 3 కోట్ల పని దినాలు మంజూరు చేస్తే మరి మిగతా రోజులు కార్మికులు ఏమి పని చేయాలని సైదులు ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్రంలోని మోడీ ప్రభుత్వము సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను గ్రామాలతో పాటు పట్టణాలలో కూడా అమలు చేయాలని కోరారు. ఉపాధి హామీలలో ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులను, ఫీల్డ్ అసిస్టెంట్లను భర్తీ చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వానికి సూచించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బొజ్జ బాలయ్య మాట్లాడుతూ పని ప్రదేశంలో తాగడానికి నీళ్లు, నీడ కోసం టెంట్, పని ప్రదేశంలో గాయపడితే చికిత్స అందించడానికి మెడికల్ కిట్టు తక్షణమే ఏర్పాటు చేయాలని అన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి వారికి పని కల్పించాలని, నూతన జాబులు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో గాయపడితే రోజు కూలీ కట్టి ఇవ్వాలని, చనిపోతే 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, వాచర్సును, మెట్లను గుర్తించి అర్హత కలిగిన వారందరికీ ఫీల్డ్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ ఇవ్వాలని వీటి సాధన కోసం ఈనెల 30న నిర్వహిస్తున్న కలెక్టరేట్ ధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు సీరిక సంజీవరెడ్డి గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అంతటి అశోకు, ఫీల్డ్ అసిస్టెంట్ బోయ లలిత బోయ మధు ఎస్కే మదర్ నేరేడు మహేష్ బోయ బాల నరసింహ నక్క లింగస్వామి సిద్ధగోని శ్రీకాంత్ గుండేటి సుజిత్ బోయసాయి అంతటి జయమ్మ ఆనగంటి ఐలయ్య బీర్ల మహేష్ బోయ లక్ష్మమ్మ అంతటి విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఓదెలలో మంచినీటి ట్యాంకు నిర్మాణానికి

# రూ.90 లక్షలు మంజూరు చేసిన

ఎమ్మెల్యే విజయరమణ రావు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



PROCEEDINGS OF THE DISTRICT COLLECTOR: PEDDPALLY DISTRICT
PRESENT: SRI KOYA SREE HARSHA, I.A.S.,
COLLECTOR & DISTRICT MEGISTRATE

Proc.No.Plg/131/2024-25 Dated: 26-05-2025

Sub: Peddapalli District – Developmental works – Manthini & Peddapalli Assembly Constituencies - note submitted by the EE MB Intra for sanction of (2) works with cost of Rs.115.00 lakhs - allotted executing agency as EE MB Intra, Division Peddapalli - administrative Sanction accorded - under available funds in Collectorate- Orders-issued.

Ref: The District Collector endorsed for sanction on which note submitted by the EE MB Intra, Peddapalli along with specification reports vide ref lr.no.DB4/EE/MB Intra/PDPL/2025, Dated :23.05.2025.

@@@

ORDER:

Through the above ref cited, as per the endorsement of the District Collector on which note submitted by the EE MB Intra, Division Peddapalli along with specification reports, for sanction of (2) works with cost of Rs.115.00 lakhs from any available funds at Collectorate in Manthini & Peddapalli Assembly Constituencies of Peddapalli District.

Further, the District Collector, Peddapalli has instructed to CPO to sanction the above works under any available funds in Collectorate for execution. The work wise sanction details are as follows.

(Rs. in Lakhs)

| Sl.No. | Name of the Mandal/Village | Name of the Work | Est. Cost | Sanction under any Available funds | Executive Agency |
|---|---|---|---|---|---|
| 1 | Ramagiri/ Kalvacharla | L/o Drinking water Pipelines | 25.00 | 25.00 | EE, MB Intra Division Peddapalli |
| 2 | Odela/Odela | C/O 150KL and 60KL OHSR, s. | 90.00 | 90.00 | |
| | | TOTAL | 115.00 | 115.00 | |

Therefore, administrative Sanction is here by accorded for above works with an Estimated cost of Rs 115.00 Lakhs (Rupees One hundred and fifteen lakhs only) and allotted to EE, MB Intra Division Peddapalli as executing agency from any available funds in Collectorate in Manthini & Peddapalli Assembly Constituencies of Peddapalli District.

The EE, MB Intra Division Peddapalli is hereby directed to ground the works duly following established procedure viz. works Scrutiny, Technical sanction, work estimation, Tendering and administrative procedure in the matter of execution of the works of respective departments and will be responsible for timely and effective completion of such works. The expenditure shall be debitable to any available funds at Collectorate.

The Executive Agency should adhere to the following instructions strictly, while executing works.,

1. The Executing Agency should ensure before grounding that, the works sanctioned under current proceedings were not taken up by any Executive Agency under any other Scheme till now.
2. Works proposed should be fully funded without creating any spill over and any additional liability to Government.
3. The Works should be executed strictly as per the technical sanction duly following the established procedures of the State Government and guidelines issued by Planning Department from time to time and be completed within a maximum period of Six months from the date of Administrative Sanction.
4. The entrustment of work shall follow rules in vogue. Entrustment on nomination basis should be avoided with the following exemption.
5. Funds provided under the scheme shall not be used for incurring revenue expenditure or for any other purposes except for execution of the works sanctioned under this scheme.
6. The site of the constructions/creation of the asset must be owned by the Govt. No work shall be taken up in private land/territory. Ownership of the Assets created under Government funds would vest in the Govt. And shall always be available to public use at large. If any work is executed in private lands, relinquishment certificate should be obtained in favour of Government, well-in-advanced before execution of the works. Any violation in this regard will be viewed seriously and the concerned Executing Agency will be held personally responsible.
7. The sake/transfer/disposal of the assets created out of Govt. Funds shall not be undertaken.

ఓదెల మండల కేంద్రంలో ప్రజలకు రక్షిత మంచినీటి సౌకర్యాన్ని విస్తృత పరిచేందుకుగాను అదనంగా ఓ.హెచ్.ఎస్.ఆర్ మంచినీటి ట్యాంక్ నిర్మాణానికి రూ.90 లక్షలు మంజూరు చేయించినట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. ఓదెల మండల కేంద్రంలో నీటి సమస్య గురించి ప్రజలు ఎమ్మెల్యే విజయరమణ రావు దృష్టికి తేగానే అవసరమైన చర్యల కోసం జిల్లా కలెక్టర్ ను కోరడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ తమ నిధుల నుండి తక్షణమే రూ.90 లక్షల రూపాయలు ట్యాంక్ నిర్మాణానికి మంజూరు ఇస్తూ గురువారం ఉత్తర్వులు ఇచ్చినట్టు ఎమ్మెల్యే విజయరమణ రావు వివరించారు. వెంటనే పనులు చేపట్టేందుకు మిషన్ భగీరథ ఈ.ఈ కి కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారని పేర్కొన్నారు.

## మామిడిపల్లి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు

భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న లాల్ సతీష్ గౌడ్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)




మామిడిపల్లి గ్రామస్తులకుకి మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాల్ సతీష్ గౌడ్,,కళ్లెం నరేష్ గౌడ్ ఇందిరమ్మ కమిటీ చైర్మన్ లాల్ విజయ్ గౌడ్,వార్డ్ ఆఫీసర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంఖల భాస్కర్ బేబీ పవన్ కుమార్, ఎల్ రితికా, ఇన్సంపల్లి రాజు మమత

## మునుగోడు ముద్దుబిడ్డ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి సహకారంతో .

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ). మునుగోడు నియోజకవర్గ మర్రిగూడెం మండలం





దామెర భీమనపల్లి గ్రామంలోనీ వట్టిపల్లి (సాకలి) నారయ్య ఇంటి వద్ద ఉన్నటువంటి బోరులోకి కొత్త మోటర్ పంపు 1,40,000 రూపాయలు మంజూరు చేయించడం జరిగింది ఆ యొక్క కొత్త మోటర్ పంపును మన గ్రామానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ రెడ్డి గారు మలిగిరెడ్డి గోపాల్ రెడ్డి మునగాల జగల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొడ్డటి లక్ష్మి నరసింహ జిల్లా శంకర్ ఎర్రెడ్ల శ్రీనివాస్ రెడ్డి చెక్క సురేష్ జిల్లా ఈకృష్ణయ్య మామిడి కిరణ్ గోవింద బిక్షం కర్నాటి యాదయ్య మామిడి కమలహాసన్ దాసరి లింగస్వామి గోడ్డేటి మల్లేష్ గొడ్డటి కృష్ణయ్య జీడి శివాజీ జీడి మనోజ్ తరితరులు పాల్గొన్నారు.

# న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ధర్నా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఆర్ ఓ ఎఫ్ ఆర్ రిజిస్ట్రేషన్ అయ్యి సర్వే నెంబర్లు కూడా వచ్చిన గడ్డోరిగట్టు గ్రామ ప్రజల పొడుభూములకు పట్టాలు ఎందుకు ఇవ్వడం లేదని న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కొత్తగూడెం పారెస్ట్ ఆపీస్ ముందు ధర్నా డీఎఫ్ఓ కీ వినతి పత్రం దుమ్ముగూడెం మండలం చిన్నబండిరేవు పంచాయతీ గడ్డోరిగట్టు గ్రామ ప్రజలు 2005 కంటే ముందు అటవీహక్కుల చట్టం ప్రకారం పొడుభూములు కొట్టుకొని పత్తి ఇతర పంటలు వేసుకొని వ్యవసాయం చేసుకుంటూ సాగులో ఉన్నారనీ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో గడ్డురుగట్టు ఆదివాసీ ప్రజలతో అటవీ శాఖ జిల్లా అధికారి డిఎఫ్ఓ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ మాట్లాడుతూలి గడ్డురుగట్టు గ్రామ ఆదివాసీ ప్రజలు పోడు సాగు చేసుకుంటున్న క్రమంలో ఫారెస్ట్ అధికారులు వాచర్లతో రాత్రిపూటలో టేక్ చెట్లను నరికిచ్చి అవి ఆదివాసులు నరికినట్టుగా అమాయకమైన ఆదివాసుల పైన అక్రమ కేసులు పెడుతున్నారు వారిని చిత్రహింసలు పెట్టి వారి పైన దాడులు చేసి చెట్లకు కట్టేసి కొట్టారని వారి పైన అక్రమ కేసులు కూడా పెట్టి వారిని జైలు నిర్బంధాలకు గురి చేశారని,వారి భూములకు ఆర్ వో ఎఫ్ ఆర్ రిజిస్ట్రేషన్ కూడా అయ్యిందని సర్వే చేసి సర్వే నెంబర్లు కూడా ఇచ్చారు, ఆ గ్రామ ప్రజలు మొత్తం 36 మంది ే 60,ఎకరములలో సాగులో ఉన్నారు. ఇందులో కొంతమందికి పట్టాలు వచ్చాయి ఇంకా 25 మందికి 49,ఎకరాల పొడుభూములకు పట్టాలు రాలేదని వారికి తక్షణమే పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. పట్టాలు ఇవ్వకపోతే పోరాటాలు నిర్వహిస్తామని అధికారులను హెచ్చరిస్తున్నాము ఎమ్మెల్యేలు మంత్రులు కలెక్టర్లు ఫీవో చెప్పినా కూడా ఫారెస్ట్ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. న్యాయస్థానాన్ని కూడా ధిక్కరించి ఫారెస్ట్ అధికారులు వ్యవహరిస్తున్నారని 2005 అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు పోడు భూములు కొట్టుకొని వ్యవసాయం చేసుకోవచ్చని చట్టం చెప్తా ఉన్న గిరిజనులను పోడు భూములలోకి రానీయకుండా ఫారెస్ట్ అధికారులు వారి పైన దాడులు కొనసాగిస్తూ వారి దగ్గర ఉన్న ఆయుధాలను గుంజుకొని వారిని చెట్లకు కట్టేసి చిత్రహింసలు పెట్టి వారి పైన అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారు.వారు ఆర్థికంగా రాజకీయంగా సాంస్కృతికంగా పేదరికంగా గూడ పరంగా గుడ్డ పరంగా అన్ని రంగాలుగా వెనుకబడి ఉన్నారని రెక్కాడితే డొక్కాడే కుటుంబాలు ఏ రోజు కూలి ఆరోజు ఇంట్లో పూట గడుస్తుందని తక్షణమే అమాయక ఆదివాసీలకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం ఆదివాసీలకు భారత రాజ్యాంగం కల్పించిన ఐదవ షెడ్యూల్, ఆరో షెడ్యూల్ వన్ బై సెవెన్ టి యాక్ట్ ఉండి కూడా వారికి ఎటువంటి న్యాయం జరగడం లేదని వారన్నారు వారు ఈ దేశ పౌరులేనని ఇక్కడే పుట్టి ఇక్కడనే పెరిగి ఇక్కడే జీవిస్తున్నారని వారు ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ బ్రతుకుతున్నారు. వలస ఆదివాసీలను చెప్పి వారిని వెళ్ళగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు.ఇదే కొనసాగితే మాత్రం పెద్ద ఎత్తున ఆదివాసి ఉద్యమాలు కొనసాగించాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో నరసింహారావు జోగారావు.సింధు. రమాదేవి.లక్ష్మి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే - రాజ మార్గం

- అందరికి న్యాయం- అందుబాటులో న్యాయం
- జాతీయ లోక్ అదాలత్, చెక్ బౌన్స్ కేసుల పరిష్కార ప్రత్యేక లోక్ అదాలత్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్, చెక్ బౌన్స్ కేసుల పరిష్కార ప్రత్యేక లోక్ అదాలత్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. చౌటుప్పల్, నారాయణపురం , పోచంపల్లి, చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్ వారితో సమావేశం నిర్వహించి చౌటుప్పల్ కోర్టు ప్రాంగణములలో కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ బెంచీ 2025 జూన్ 14 వరకు ప్రతీరోజు నిర్వహించబడుతుందని తెలిపారు. తగు సూచనలు చేస్తూ దానికి తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ వారిని ఆదేశించారు. రాజీచేసుకోదగిన అన్ని క్రిమినల్ కేసులు చెక్ బౌన్స్ కేసులు, ట్రాఫిక్ చలనా కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఎక్సైజ్ కేసులు, అన్ని రకాల సివిల్ కేసులు కోర్టు వరకు రాకుండా ఉన్న బ్యాంకు, చిట్ ఫండ్, టెలిఫోన్ సంస్థల బాకీ వివాదాలు ప్రి లిటిగేషన్ కేసులు పెండింగులో ఉన్న కేసులును కూడా పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారంతో అప్పీలు లేని తీర్పును పొంది సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవచ్చునని తెలిపారు.

## ప్రైవేట్ స్కూల్ లలో ఫీజుల దోపిడీని అరికట్టి అనుమతిలేని స్కూల్ లపై చర్యలు తీసుకోవాలి

టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్ టిఎస్ఎస్ఓ రంగారెడ్డి జిల్లా ఆరంఘర్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



కార్యాలయం సమావేశంలో జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు,బట్టలు,పెన్నులను విద్యా సంవత్సరం ప్రారంభమౌతున్న సమయంలో విచ్చలవిడిగా దందాను కొనసాగిస్తారు. వాటిపై చర్యలు తీసుకునే విధంగా దానిపైన వెంటనే టాక్స్ ఫోర్స్ వేసి ప్రవేట్ స్కూల్ లను తనిఖీ చేసి వాటిపై చర్యలు తీసుకోవాలని . పేద మధ్య తరగతి ప్రజలను మభ్యపెట్టి లక్షల రూపాయలు ఫీజులను దోచుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలను గుర్తించి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో , తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్. టీఎస్ఎస్ఓ రాష్ట్ర కోదిఆర్డినేటర్ కర్రే సుదర్శన్,టీఎస్ఎస్ఓ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జి మీసాల వర్షిత్,టీఎస్ఎస్ఓ రాష్ట్ర నాయకులు.సుధాకర్ సంపత్,,గడ్డం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# అర్చకుల సంక్షేమానికి ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం పట్ల హర్షం

ఉమ్మడి నల్లగొండ జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు వలివేటి వీరభద్ర శర్మ

ప్రజా గొంతుక న్యూస్,(మే29) సూర్యాపేట:



తెలంగాణ ప్రభుత్వం అర్చక వెల్ఫేర్ బోర్డు సమావేశంలో తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలంగాణ అర్చక ఉద్యోగ కార్యచరణ ఉమ్మడి నల్లగొండ జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు, శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి అర్చక ఉద్యోగికి రూ.5 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, పదవీ విరమణ పొందే అర్చకులకు రూ.8 లక్షల గ్రాట్యుటీ, అలాగే పదవీ విరమణ అనంతరం రూ.10,000 నుంచి రూ.20,000 వరకు నెలవారీ పెన్షన్ మంజూరు చేయాలని తీర్మానించడం విశేషమని తెలిపారు. అర్చకుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ మంత్రి కొండా సురేఖ, ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్య, దేవాలయ కమిషనర్ శ్రీ వెంకటరావు, లకు అర్చకుల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.ఇది దేవాదాయ శాఖ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు అని అభివర్ణిస్తూ, రాష్ట్రంలోని అర్చకుల సంక్షేమానికి పోరాటం చేస్తూ వారి అభ్యున్నతికై అహర్నిశలు కృషి చేసిన తెలంగాణ అర్చక ఉద్యోగ ఐక్య కార్యచరణ సమితి రాష్ట్ర జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, జేఏసీ నాయకుల కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# పోత్కపల్లిలో పోతులింగేశ్వరా స్వామి విగ్రహాన్ని ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



ఓదెల మండల పోత్కపల్లి గ్రామంలో రైల్వే గేట్ దగ్గర లో పోచమ్మ గుడి ముందు ఉన్న పోతులింగేశ్వరా స్వామి విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం తో ధ్వంసం చేసిన నిందితులను వెంటనే శిక్షించాలని ఓదెల మండలం హిందూ బంధువుల ఆధ్వర్యంలో రైల్వే గేట్ ధగ్గర రాస్తా రోకోచేయడం రోడ్డు పైన ధర్నా నిర్వహించడం జరిగింది గత కొంత కాలంగా ఓదెల మండల కేంద్రంలో హిందూ దేవాలయాల పైన గుర్తు తెలియని వ్యక్తులు దాడులు నిర్వారహిస్తున్నారు సరిగ్గా రెండు నెలల క్రిందట కోమిరే గ్రామం లో కూడా గుర్తు తెలియని వ్యక్తులు పోచమ్మ గుడిలో విగ్రహాన్ని ధ్వంసం చేయడం జరిగింది కేవలం హిందూ దేవాలయాలే టార్గెట్ చేసి దాడులు నిర్వహించడం జరుగుతుంది కాబట్టి హిందూ సమాజం మొత్తం దీనిని ముక్తా కంఠం తో కండిస్తా ఉన్నాము మన ధర్మాన్ని మన దేవాలయాలను కాపాడుకునే బాధ్యత మన అందరిదని హిందూ ధర్మం జోలికి గాని హిందూ దేవాలయాల జోలికి గాని వస్తే ఎవ్వరి వదిలే ప్రసక్తి లేదని భవిష్యత్తులో మళ్ళీ ఇలా దేవాలయల పైన దాడి చేస్తేతీవపరిణామల్ని ఎదుర్కోవాల్సి వస్తుంది అని హెచ్చరిస్తున్నాము అన్నారు.దాడులు చేస్తున్నటువంటి వ్యక్తులను వెంటనే పట్టుకొని శిక్షించాలని స్థానిక పోలీసు అధికారులను కోరడంజరిగింది ఈ కార్యక్రమం లో బీజేవైఎం నాయకులు పుల్లూరి పృథ్వి రాజ్ రానీల్ రావు దాత రాకేష్ పటేల్ తీర్థలా కుమార్ పులి కొమురయ్య రాంనేని రాజేందర్ రాచర్ల అశోక్ శతల కుమార్ మేడదుల రాజు సత్యనారాయణ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో వైయస్ రాజారెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా కేంద్రంలో వైయస్ జగన్ అభిమాని బొడ్డు ప్రవీణ్ వైయస్ రాజారెడ్డి 100 పుట్టినరోజు సందర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి గొప్ప కుటుంబాన్ని దేశ ప్రజలకు ప్రజలకు ఒక విలువలకు రాజారెడ్డి కుటుంబం అంటే ఒక నమ్మకం ఆ నమ్మకము వైఎస్ రాజశేఖర్ రెడ్డి అదే నమ్మకం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల కష్టాలను దగ్గరుండి చూసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి ప్రతి కష్టాన్ని గుర్తించిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అలాంటి గొప్ప కుటుంబాన్ని ఏర్పాటుచేసిన మంచి నాయకుడు వైఎస్ రాజారెడ్డి పుట్టినరోజు జరపడం చాలా సంతోషకరమైన మంచి మనుషులకు ప్రజల్లో ఎప్పటికీ గుర్తింపు ఉంటుంది అన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..

## ఎంపీని సన్మానించిన బచ్చన్నపేట నాయకులు





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా కేంద్రంలో బచ్చన్నపేట మండలానికి చెందిన 16 సీఎం రిలీఫ్ ఫండ్, చెక్కుల పంపిణీ కార్యక్రమం జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో డిసిసి కార్యాలయంలో జరిగిన సమావేశ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాష్ట్ర యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి తో కలిసి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి శాలువలతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, జంగిటి విద్యనాథ్,జిల్లా సందీప్, ఎండి మసూద్, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, నిడిగొండ శ్రీనివాస్, కోడూరి మహాత్మ చారి, గిద్దల రమేష్, గణపురం నాగేష్, అక్కిరెడ్డి శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, అంబాల ఆగయ్యగౌడ్, జ్యోతి భాస్కర్, గుర్రపు బాలరాజు, ఆరుగొండ పరశురాములు, పిన్నింటి బాపురెడ్డి, జంగిలి స్వామి, పస్తం పోశయ్య,దిడిగా రమేష్, కొండహరికృష్ణ, కళ్లెం రమేష్, సందెల రాములు, కూరాకుల రవి కాంగ్రెస్పార్టీనాయకులు,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.





# ఎంపీని సన్మానించిన నూకల బాల్ రెడ్డి....

## ఎంపీ ని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ నియోజకవర్గం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మరియు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడానికి విచ్చేసిన పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ని కలిసి శాలువాతో సత్కరించిన జనగామ మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ కంచ రాములు ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సర్వల నర్సింగరావు, సేవాదళ్ రాష్ట్ర సెక్రటరీ సుంకర శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూడల సిద్దయ్య గౌడ్ ,బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాయ మల్లేష్, గుజ్జుల మధు లింగాల వెంకటరెడ్డి లింగాల రాజేందర్ రెడ్డి బచ్చన్నపేట ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నల్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.





# డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన్న

శేరిలింగంపల్లి (ప్రతినిధి, మే29 (ప్రజాగొంతుక) : రూ.85 లక్షల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజీ(%ఖ+ఐ%) పైప్ లైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గాంధీ గురువారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి శంకుస్థాపన చేశారు. గురువారం మియాపూర్ డివిజన్ పరిధిలోని ఫ్రెండ్స్ కాలనీ, ఎఫ్.సి.ఐ కాలనీ, బాలాజీ నగర్, ఆదిత్య నగర్, %భూ% నగర్, %రామా% రాజు నగర్ కాలనీలలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు పరిశీలించి మరియు మా కార్పొరేటర్లు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో ఈ రోజు ఫ్రెండ్స్ కాలనీ, ఎఫ్.సి.ఐ కాలనీ, బాలాజీ నగర్, ఆదిత్య నగర్, %భూ% నగర్, %రామా% రాజు నగర్ కాలనీలలో శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని %రాజు% చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు, అత్యవసరం ఉన్న చోట, నిత్యం పొంగుతున్న ప్రాంతలలోప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని %రాజు% చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి గాని, కార్పొరేటర్ దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని ఆయన తెలియచేసారు.మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని, అదేవిధంగా సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దితానని ఆయన తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు %+వీ% నారాయణ, %ఐ+వీ% అమీరుద్దీన్, మేనేజర్ సునీత మరియు నాయకులు కార్యకర్తలు,కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన..

# గోపగోని సారయ్య గౌడ్



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:ఓదెల మండలం జీలకుంట గ్రామ మాజీ సర్పంచ్ రొంతు శ్యామ్ రావు బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో అకాల మరణం చెందినాడు అలాగే పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామానికి చెందిన పిట్టల రాజయ్య వీరి కుటుంబాలను పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ నాయకులు గోపగోని సారయ్య గౌడ్ పరామర్శించి మనోధైర్యాన్ని చెప్పి వారి కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చినా నేనున్నాను అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఓదెల మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు పిట్టల రవికుమార్ పిట్టలల్లే పల్లె గ్రామ శాఖ అధ్యక్షులు కందుల అశోక్ ఆది కొమురయ్య దొడ్డ బాపూరావు కనుకుంట్ల రాయమల్లు ప్రశాంత్ శశాంక్ సదయ్య తదితరులు పాల్గొని వారి కుటుంబాలను పరామర్శించినారు.

# పొలాల వద్దకు ఉపాధి బాటలు



ప్రజాగొంతుక,చౌడాపూర్:జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మండల పరిధిలో ని మక్త వెంకటాపూర్ నుంచి కొత్తపల్లి గేటు వరకు మట్టి రోడ్డు పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు తమ పంట పొలాలకు వెళ్లేందుకు,రవాణా సౌకర్యానికి ఈ పనులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో అంజు నాయక్ హనుమంతు రాథోడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారియానాయక్, హరియానాయక్,గుండె నాయక్ రామారావు,రాజ్ నాయక్,అమాల నాయక్,రాములు నాయక్,లాలూ ప్రసాద్, సంతోష్,అంజు,గాంధీ,మోహన్,కురుమయ్య,రెడ్యా ఉపాది హామీ కూలీలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు.కార్యక్రమంను శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మరియు కలెక్టర్ సత్యప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో స్థానిక.శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం మరియు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ చేతుల మీదుగా మండలంలోని అన్ని గ్రామాల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత ఆర్డీఓ హౌసింగ్ అధికారులు ఎంపీడీఓ ఎంఆర్ఓ సంబంధిత అధికారులు, మరియు నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ మల్లేశ్వర్ గౌడ్ , సింగిల్ విండో చైర్మన్లు ముత్యం రామలింగారెడ్డి తోట్ల చంద్రశేఖర్ మరియు డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగనంద్ రెడ్డి, వెలమ లక్ష్మారెడ్డి , ధరమదిరెడ్డి , జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మేకలక్ష్మణ్, సొంత ప్రకాష్ రెడ్డి కనకట్ల జలంధర్ దిండు ప్రవీణ్ , నరసింహారెడ్డి , ప్రతాప్, వీరభక్తిని ప్రసాద్ ,కంచర్ల లక్ష్మణ చారి ,నక్కా అనిల్ ,మిట్టి శీను, బండి రవి ,బివి రమణ ,ముద్దం శ్రీనివాస్ ,మరి లక్ష్మణ్, సురేష్, కటుకూరి తిరుపతి స్వామి రెడ్డి , ఎండి ఇమామ్, నాగులపేట సంజీవ్, కొండబత్తి అనిల్, వెంకటేష్ ,దూడం రామాంజనేయులు, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.


# మేక పై హైనా దాడి



ప్రజాగొంతుక,చౌడాపూర్:హైనా దాడిలో మేక మృతి చెందిన సంఘటన చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామ సమీపంలో గురువారం జరిగింది.మందిపాల్ గ్రామానికి చెందిన సంటి అంజయ్య, యథావిధిగా గురువారం కూడా పొలానికి వెళ్లగా తన మేక రక్తంబొట్లుతో కన్పించడం జరిగింది.అదవి జంతు దాడిలో మేక మృతి చెందినట్లుగా తెలుసుకుని,సమాచారాన్ని వెంటనే అటవీ శాఖ అధికారులకు అందించడంతో,సెక్షన్ ఆఫీసర్ శ్రీధర్ స్థానికులతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.అదవి జంతువు కాళ్ళ ముద్రను గుర్తించి హైనా మేక పై దాడి చేసిందని అటవీశాఖ అధికారి తెలియజేయడం జరిగింది.అటవీ ప్రాంతానికి సమీపంలో రాత్రి వేళల్లో మేకలు,గొర్రెలను,ఆవులను ఉంచరాదన్నారు.

## శాంతి భద్రత విషయంలో అప్రమత్తంగా వుండాలి..





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంశాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా నిరంతరం అప్రమత్తంగా వుండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ పోలీస్ అధికారులకు సూచించారు.నెలవారి సమీక్షలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్తుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జిషీట్కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగింది మొదలైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్ష జరిపారు.

## హనుమాన్ జయంతి సమర్పించిన ముడుపులు



ప్రజా గొంతుక / మల్యాల శ్రీ స్వామి వారి పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా దీక్ష స్వాములు సమర్పించిన ముడుపులు తేది 29.05.2025 రోజున ఈ. ఓ ఆధ్వర్యములో విప్పగా రూ. 1,65,641.00 లు ఆదాయం సమకూరినట్లు తెలిపారు. ముడుపులు విప్పుటకు పర్యవేక్షణ అధికారిగా యం. రాజమౌళి పరిశీలకులు, జగిత్యాల డివిజన్ పర్యవేక్షకులు %చీ%. చంద్రశేఖర్, డి.సునీల్ కుమార్ హరిహరానాద్,టెంపుల్ ఇన్స్పెక్టర్ టి.శ్రీనివాస్, జి.సుధాకర్ రెడ్డి , %రాజా×%, హెూంగార్డు లు, శ్రీ రాజా రాజేశ్వర సేవాసమితి వారు పాల్గొనారు.